RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 199 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, జనవరి 31, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 199 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, January, 31, 2026 | PAGES : 8 RS : 4 /- |




## ముగిసిన కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటి సమావేశం

**న్యూఢిల్లీ,జనవరి,30:**తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జల వివాదాలపై ఏర్పాటైన కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశం కేంద్ర జలసంఘం కార్యాలయంలో జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కృష్ణా నది యాజమాన్య మండలి గోదావరి నది యాజమాన్య మండలి,నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశం అనంతరం తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ తరఫున 12అంశాలను చర్చకు ప్రతిపాదించినట్లు తెలిపారు. పోలవరం, నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను అజెండాలో చేర్చవద్దని స్పష్టం చేసినట్లు వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి అనేక సమస్యలు, వివాదాలు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తన అజెండాను వెల్లడించలేదని రాహుల్ బొజ్జ తెలిపారు. తదుపరి సమావేశం నిర్వహణపై సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, వివాదాల పరిష్కారంపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ కావడం విశేషంగా భావిస్తున్నారు.



## "గమోసా వివాదం" రాహుల్ గాంధీకి అమిత్ షా వార్నింగ్...

**న్యూఢిల్లీ,జనవరి,30:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బహూకరించిన గమోసాను ధరించడాని నిరాకరిచడం ద్వారా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అస్సామీ వస్త్రసంప్రదాయాన్ని అగౌరవపరిచారని హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఆరోపించారు. రాహుల్ గాంధీ తనకు నచ్చింది చేసు కోవచ్చు, కానీ బీజేపీఅధికారంలో ఉన్నంత కాలం, ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిని ఏ మాత్రం అగౌరవపరిచినా సహించమని హెచ్చరించారు.

"విదేశీప్రముఖులతో సహా ద్రౌపది ముర్ము విందుకు హాజరరైన ప్రతీ ఒక్కరూ గౌరవ సూచకంగా దానిని ధరించారు. ఒక్క రాహుల్ గాంధీ మాత్రమే దానికి నిరాకరించారు" అని అమిత్ సా అన్నారు. "రాహుల్ గాంధీ ఈశాన్య సంస్కృతిని, అస్సాం-ఈశాన్య ప్రజలను గౌరవించడం నేర్చుకోవాలి. లేకపోతే, అతను ఓట్లు అడగకూడదు" అనిఅస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ మండిపడ్డారు. రాష్ట్రపతి నిర్వహిం చిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మాట్లా డుతూ.. తప్పుడు ప్రచారం ద్వారా రాహుల్ గాంధీ ప్రతిష్టను నాశనం చేయాలని అనుకుంటున్నారని, కానీ వారు విజయం సాధించలేదని అన్నారు. ఆ కార్యక్రమంలో గమోసా ధరించని వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే కాదని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా ధరించలేదని ఖర్గే అన్నారు.


### మేడారం మహాజాతరలో మహా అద్భుత దృశ్యం..

# గద్దెపై సమ్మక్క కొలువు..!

- మేడారంలో భక్తకోటి మొక్కులు
- ఆర్టీసీ బస్టాండ్లలో భక్తుల నిరీక్షణ
- వనదేవతల ఆశీస్సులతో భక్తజనం తిరుగుముఖం
- వెళ్లొస్తాం.. మేడారం మళ్లొస్తాం.. అంటూ భక్త జనసంద్రం తిరుగుముఖం
- నేడు దేవతల వనప్రవేశం
- జాతరకు డూడుల్ చిత్ర రూపం!
- నేడు ముగియనున్న మహాజాతర
- వనదేవతల దర్శనానికి తరలివస్తున్న భక్త'కోటి'



**మేడారం,జనవరి,30,తెలంగాణ దిశ :** మేడారం మహాజాతరలో మహా అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. గద్దెపై సమ్మక్క కొలువు తీరారు. దీంతో వనదేవతలను దర్శించుకోవడా నికి భక్తులు పోటెత్తారు. మేడారం జాతరలో మరో కీలక ఘట్టం ఆవిష్కృ తమైంది. సమ్మక్క తల్లి గద్దెపై కొలువు అయ్యింది. రెండో రోజు ప్రధాన ఘట్టాన్ని కనులారా వీక్షించి పొలకించి పోయారు భక్తులు. చిలకల గుట్ట వద్ద పూజలు చేసిన తర్వాత మేడారానికి సమ్మక్కను తీసుకొచ్చారు పూజారులు. చిలకలగట్ట నుంచి అమ్మవారు కిందకి దిగే టైంలో గౌరవ సూచకంగా ఎస్పీ గాలిలోకి కాల్పులు జరిపారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య కోయ పూజారులు గద్దెలపైకి తీసుకొచ్చారు. తొలిరోజు కన్నెపల్లి, కొండాయి, పూనుగొండల నుంచి మేడారం చేరు కొని గద్దలపై కొలువు తీరారు సారల మ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు. రెండో రోజు సాయంత్రం చిలకల గుట్ట నుంచి సమ్మక్క తల్లి రావడంతో వనదేవతల దర్శనానికి క్యూ లైన్లలో బారులు తీరారు భక్తులు. వనదేవతలకు బెల్లం మొక్కులు చెల్లిస్తున్నారు భక్తులు. బెల్లం మొక్కులే కాదు.. ఎదుర్కోళ్ళ ఆచారం కూడా ఉంది. అందుకే అమ్మవారికి కోడిని సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు భక్తులు. మేడారం పరిసరాల్లో ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభ కనిపిస్తోంది. 8 కిలోమీటర్ల దూరం వరకు భక్తులు కనిపిస్తున్నారు.తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలు ఏపీ, ఛత్తీస్గడ్ మహారాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. సామాన్యులే కాదు పలు రంగాల ప్రముఖులు పలు పార్టీల నేతలు వనదేవతల దర్శనాలకు తరలి వస్తున్నారు.





### మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా

## సీఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్, జనవరి 30,తెలంగాణ దిశ :** నేడు భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్ముని త్యాగాలను, ఆశయాలను స్మరించుకున్నారు. సోషల్‌మీడియాఎక్స్ ఖాతాలో బాపు దేశానికి చేసిన సేవల్ని సీఎం రే వంత్ రెడ్డి ప్రస్తుతించగా, హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూ ఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 'అహింసనే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని జయించి.. ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిన వ్యక్తి మహాత్ముడు. జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా..ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు.

## ప్రభుత్వోద్యోగులపై సోషల్ మీడియా బ్యాన్

### - నితీష్ సర్కార్ సంచలన నిర్ణయం



**పాట్నా,జనవరి,30:** బీహార్‌లో నితీష్ కుమార్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు సోషల్ మీడియా వాడకం పై కఠిన ఆంక్షలు విధించింది. ఇక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల్లో అనుచిత వ్యాఖ్యలు లేదా దురుసుగా ప్రవర్తించే ప్రభుత్వ ఉద్యోగులపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఇకపై అనుమతి లేకుండా ఖాతాలను సృష్టించడం, రీల్స్ చేయడం, ప్రత్యక్ష ప్రసారం చేయడం, ఏదైనా పాలసీపై వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తపరచడంపై పూర్తిగా నిషేధం విధించింది. ఒకవేళ ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా సోషల్ మీడియా ఖాతాను సృష్టించే ముందు సంబంధిత అధికారి నుంచి అనుమతి పొందడం తప్పనిసరి చేసింది. అనామక లేదా నకిలీ ఖాతాలను ఉపయోగించడంపై కూడా పూర్తిగా నిషేధం విధించింది. ఒకవేళ ఉల్లంఘనలకు పాల్పడితే మాత్రం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడానికి బీహార్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మధ్య సోషల్ మీడియా కేసులు ఎక్కువ కావడంతో మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంది.



### జాతిపితకు

## ప్రముఖుల ఘననివాళి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరిం చుకునిశుక్రవారం లంగర్ హౌస్ బాపు ఘాట్‌లోగాంధీ సమాధి వద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులుహర్కర వేణుగోపాల్, ఎమ్మెల్సీ , పీసీసీ అధ్యక్షుడు మహే ష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌లతో కలిసి సమాధి వద్ద పూల గుచ్ఛం ఉంచి నివాళులర్పించా రు. అనంతరం ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనలో పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ తాఫ్సీర్ ఇక్బాల్, జిహెచ్‌ఎంసి కమిషనర్ కర్ణన్, గోల్కొండ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమం తరావు, పర్యాటక,ఆర్ అండ్ బి,మెడికల్, జిహెచ్‌ఎంసి, విద్యుత్, విద్యా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



### ఫాంహౌస్ లో కేసీఆర్‌తో

## సమావేశమైన కేటీఆర్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యా రు. ఎర్రవెల్లి ఫాంహౌస్ లో వీరి భేటీ కొనసాగుతోంది. మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు తదితర అంశాలపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కేసీఆర్ తో నిన్న హరీశ్ రావు భేటీ అయిన సంగతి తెలి సిందే. సిట్ అడిగేప్రశ్నలు, సమాధాలు ఇచ్చే సమయంలో తీసుకోవా ల్సిన జాగ్ర త్తలు, తదితర అంశాలపై వీరు చర్చించినట్టు తెలుస్తోంది.కేసీ ఆర్ కు అందిన నోటీసులను ఎలా ఎదుర్కోవాలి, ఈ విషయాన్ని పార్టీకి నష్టం కలగకుండా ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశంపై నిన్న హరీశ్ తో, ఈరోజు కేటీఆర్ తో చర్చిస్తున్నట్టు సమాచారం. రా బోయే రోజుల్లో రాజకీయ పరంగా ఎలాంటి అడుగులు వేయాలి, ప్రజా ఉద్యమాలను నిర్మించాలి, మీడియా ముందుకు ఎలాంటి అంశా లను తీసుకెళ్లాలనే అంశాలపై చర్చ జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ దూకుడు తగ్గించాలనే పట్టుదలతో ఉంది.



# 'సర్'పై పోరాటానికి మమత ప్లాన్..!

### వచ్చే వారం ఢిల్లీ కేంద్రంగా కవాతు - సుప్రీంకోర్టులో స్వయంగా వాదించే అవకాశం

కోల్‌కతా,జనవరి,30:పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎన్నికల సంఘం,ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని మమత నిర్ణ యం తీసుకున్నట్లు సమాచారం. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వచ్చేవారం ఢిల్లీలో భారీ కవాతు నిర్వహించేందుకు ప్రణాళిక రచించిన ట్లు వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రత్యేక సర్వే నిర్వహించింది.దీంతో పెద్ద ఎత్తున ఓట్లు తొలగించింది. అప్పటి నుంచి ఎన్నికల సంఘానికి...కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీఎంసీ విమర్శలు చేస్తోంది. అక్రమంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆరోపించింది. ఇక ఈ కేసు వచ్చే వారం సుప్రీంకోర్టు విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమి షన్ లేదా సుప్రీంకోర్టు, జంతర్ మంతర్ వరకు మమతా బెనర్జీ ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉందని వర్గాలు పేర్కొంటున్నాయి.ఫిబ్రవరి 2న సాయంత్రం 4 గంటలకు మమతా బెనర్జీకి.. ఇద్దరు సహచరులతో ప్రధాన ఎన్నికల కమిషనర్ అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 1 సాయంత్రం లేదా ఫిబ్రవరి 2న తెల్లవారుజామున మమత ఢిల్లీకి చేరు కుంటారని భావిస్తున్నారు.

## నల్గొండ బీజేపీకి దిక్కెవరు..!?

### నేటికీ కనిపించని అభ్యర్థులు..!

**నల్లగొండ,జనవరి 30,తెలంగాణ దిశ :** అది జాతీయ పార్టీ. వరుసగా మూడుసార్లు తిరుగులేని ఆధిఖ్యంతో కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీ. కానీ మున్సిపల్ మేయర్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువయ్యారు. కొన్ని వార్డుల్లో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్న పార్టీ కట్టర్ కార్యకర్తలు, సిట్టింగ్ కౌన్సిలర్లకు మాత్రం టికెట్లు ఇచ్చేందుకు విముఖత చూపుతుండటం గమనార్హం. ఇది ఎక్కడ ఏంటి అని ఆలోచిస్తున్నారా ఎక్కడో కాదండి నల్లగొండ మున్సిపల్ మేయర్ ఎన్నికల్లో పరిస్థితి. అసలు నల్లగొండ బీజేపీలో ఏం జరుగుతోంది..




వర్గపోరు నడిపిస్తున్నది ఎవరు లక్ష్మణ్ ఎంట్రీతోనైనా సమస్యలు సర్దుమణుగుతాయా.. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీకి కార్పొరేషన్‌లో ఉన్న 48వార్డులకు పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారనే టాక్ వినిపిస్తుంది.

# పోటీ పరీక్షకు టి సాట్ డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలి

## - మంత్రి శ్రీధర్ బాబు - ఎడ్ సెట్ పోస్టర్ ఆవిష్కరణ




**శేరిలింగంపల్లి, జనవరి 30, (తెలంగాణ దిశ) :** టి-సాట్ నెట్ వర్క్ ఛానళ్లు ప్రసారం చేసే ఎడ్ సెట్ ప్రసారాల షెడ్యూల్ పోస్టర్ ను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ఆవిష్కరించారు. సచివాలయంలోని తన ఛాంబర్ లో టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డితో కలిసి ప్రసారాల వివరాలు తెలిపే షెడ్యూల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎడ్యుకేషన్ కామన్ ఎంటెన్స్ టెస్ట్ లో ఉన్నతమైన ర్యాంకులు సాధించేందుకు టి సాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా బీఈడీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. ప్రభుత్వం భర్తీ చేసే ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించేందుకు ప్రాథమిక స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షలకు డిజిటల్ కంటెంట్ జిందా తిలస్మాత్ వలె పని చేస్తుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎల్లవేళలా, ఎక్కడైనా టి సాట్ కంటెంట్ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ద్వారా అందుబాటులో ఉంటుందని అన్నారు.తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. తెలంగాణా ప్రభుత్వం నిర్వహించే ప్రతి పోటీ పరీక్షకు టి సాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పోటీ పరీక్షలకు డిజిటల్ కంటెంట్ అందించేందుకు కృషి చేస్తున్న సీఈవో వేణుగోపాల్ రెడ్డిని మంత్రి అభినందించారు. సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా



మాట్లాడుతూ మేనెలలో జరిగే ఎడ్ సెట్ పరీక్ష కోసం తెలంగాణ నిరుద్యోగ యువతను సిద్ధం చేసేందుకు ఫిబ్రవరి రెండవ తేది నుండి మే 11వ తేది వరకూ రోజుకు నాలుగు గంటల పాటు 392 ఎపిసోడ్స్ ప్రసారం చేస్తున్నామన్నారు. బయాలజీ, ఫిజికల్ సైన్స్, మాథమేటిక్స్, సోషల్‌స్టడీస్, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులతో 98 రోజుల పాటు టి సాట్‌విద్య,నిపుణ ఛానళ్లతో పాటుటి-సాట్ యాప్, యూట్యూబ్ లలో ప్రసారాలు కొనసాగుతాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండి సాధిక్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**మల్లాపూర్, జనవరి 30, (తెలంగాణ దిశ) :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలైన సత్యం, అహింస, సేవా భావనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయడమే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్, ప్రకాష్, రాజేష్, శ్రీనివాస్, లక్ష్మీపతి, మోహన్, మల్లికార్జున్, అన్వర్, మహేష్, నాగరాజ్, సాయి, శివ, నాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చెత్తా చెదారంతో దుర్గంధం వెదజల్లుతున్న ఖాళీ ప్రదేశాలు

**కుషాయిగూడ, జనవరి 30, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి గుడి వెనకాల ఖాళీ ప్రదేశం చెత్తాచెదారంతో నిండి కంపు కొడుతోంది. కొండ నాలికకు మందు పెడితే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైంది జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం పనితీరు. ప్రధాన రహదారుల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఇక్కడ చెత్త వేయరాదంటూ కల్లాపి చల్లి, ముగ్గులు వేసి చెత్త పడకుండా, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. ఇంతవరకు బాగానే ఉంది. ప్రజలకు మంచి చెబితే పట్టదన్నట్టుగా.. తమ ఇళ్లలో చెత్తను కవర్లలో మూటలు కట్టి తీసుకొచ్చి ఖాళీ ప్రదేశాల్లో విసిరి వెళ్ళిపోతున్నారు. దీంతో కవర్లలో ఏదైనా తిను పదార్థాలు దొరుకుతాయేమోనని వీధి కుక్కలు కవర్లను చింపి నానా బీభత్సం చేస్తున్నాయి. అటుగా వెళ్లే మనుషులపై దాడి చేసి గాయ పరుస్తున్నాయి. తప్పించుకోబోయి వాహనదారులు యాక్సిడెంట్లకు గురవుతున్నారు. చుట్టుపక్కల నివాసితులు చెత్త కంపుతో దోమలు, ఈగలు, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నారు. గుడికి, చిన్న తరహా పరిశ్రమలకు వెళ్లే మార్గం కావడంతో ఉదయాన్నే భక్తులు, అటుగా వెళ్లే పాదచారులు, స్కూల్ పిల్లలు, వాహనదారులు ఆ చెత్త



కంపులోంచే ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారులే కాకుండా గల్లీలలో ఖాళీ ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకునేలా.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికుల పక్షాన భారతీయ జనతా పార్టీ కుషాయిగూడ డివిజన్ నాయకులు కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్ల ఆనంద్ గౌడ్, రేగొండ వెంకటేశ్వర్లు, కొమ్ము నరసింహరావు, చిన్నంగాని దయానంద్, శ్రీకాంత్ వంశరాజ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## - కాంగ్రెస్ నేత నెమిలి అనిల్ కుమార్



**మల్లాపూర్, జనవరి 30, (తెలంగాణ దిశ) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పఠాన్ బస్తీ, జనప్రియ టౌన్‌షిప్, భవానీ నగర్, అన్నపూర్ణ కాలనీ ప్రాంతాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఇంజినీరింగ్ విభాగం ఏఈ సూరజ్ పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి రోడ్ల సమస్యలు, బాక్స్ డ్రెన్ పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు



సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధానలక్ష్యమని అన్నారు. మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు కాటర్ల శేఖర్ బాబు, భవానీ నగర్ అడ్వైజర్ బాబు భాయ్, జనప్రియ టౌన్‌షిప్ మాజీ అధ్యక్షులు గణేష్, మల్లాపూర్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి, సీనియర్ నాయకులు మక్తల బాలరాజ్ గౌడ్, వుందం శ్రీనివాస్, కొయలకొండ రాజేష్, మోయిన్ భాయ్, లక్ష్మీపతి, సురేష్ గౌడ్, మహేష్, అశోక్, ఇష్రత్ బానో, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 8 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం

## - ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ






**శేరిలింగంపల్లి, జనవరి 30,(తెలంగాణ దిశ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో రూ. 8 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని దోవా కాలనీ, శ్రీల గార్డెన్, న్యూ కాలనీ, శ్రీలక్ష్మీ నగర్, ఎఫ్.సి.ఐ కాలనీ, టిఎన్ నగర్, ఎంఎ నగర్, ప్రశాంత్ నగర్, నాగార్జున ఎన్ క్లేవ్, బీకే ఎన్ క్లేవ్, రెడ్డి కాలనీ, మక్త మహబూబ్ పెట్ విలేజ్, కృష్ణ సాయి, జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలలో రూ. 4 కోట్ల 70 లక్షల 35 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అదే విధంగా చందానగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, సత్య ఎన్ క్లేవ్, శంకర్ నగర్, కాలనీలలో రూ.84 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావులతో కలిసి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ ఫేస్-2, పీజేఆర్ నగర్ కాలనీలలో రూ.57 లక్షల 25 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్, అడ్డగుట్ట కాలనీల లో రూ. 62లక్షల 50 వేలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## - జనవరి 31న నాగారం సెక్షన్ పరిధిలో మెయింటెనెన్స్ పనులు

**నాగారం, జనవరి 30, (తెలంగాణ దిశ) :** నాగారం సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ నాగారం సబ్‌స్టేషన్‌లో నిర్వహణ (మెయింటెనెన్స్) పనుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ నాగారం సెక్షన్ ఇంచార్జీ అసిస్టెంట్ ఇంజినీర్ జె. శివనాయుడు తెలిపారు. సాయిబాబా టెంపుల్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని సాయిబాబా కాలనీ, ఈస్ట్ గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయి ధరణి కాలనీ, రాజ్ సుఖ్ నగర్, సాయి మహిమ కాలనీ, నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, ఈస్ట్ హనుమాన్ నగర్, అన్నపూర్ణ కాలనీ, గౌరి ఎన్‌క్లేవ్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా సత్యనారాయణ కాలనీ




11 కేవీ ఫీడర్ పరిధిలోని సాయి శ్రీజా ఎన్‌క్లేవ్, మాదిరెడ్డి మల్లారెడ్డి కాలనీ, ఈస్ట్ గాంధీ నగర్, వెస్ట్ గాంధీ నగర్, రవీంద్ర నగర్, గోపీ కృష్ణ కాలనీ, సాయి సంజీవ నగర్, సాయి దుర్గా నగర్, అరవింద్ నగర్, మణి ఎన్‌క్లేవ్, ఎస్ఎల్ఎన్ కాలనీ, తివారి ఎన్‌క్లేవ్, జీఎస్ఆర్ గార్డెన్, హనుమాన్ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. దీంతో పాటు బండ్లగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలోని బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్స్, కేఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్ రోడ్, రామకృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐకామ్ కంపెనీ, లక్ష్మీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా గాంధీ నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని గాంధీ నగర్, మాదిరెడ్డి మల్లారెడ్డి కాలనీ, బీఎంఆర్ ఎన్‌క్లేవ్, వెస్ట్ గాంధీ నగర్, భావాని నగర్, శివాలయం ప్రాంతాలలో సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కాప్రా గాంధీనగర్ లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**కాప్రా, జనవరి 30, తెలంగాణా దిశ) :** జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా కాప్రా గాంధీనగర్ బొడ్రాయి వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో నాయకత్వం వహించి సూర్యుడస్తమించని బ్రిటీష్ ప్రభుత్వ కబంద హస్తాల నుండి సత్యం, శాంతి, అహింస మార్గంలో భారతావనికి విముక్తినందించిన మహాత్మా గాంధీ మతోన్మాది తుపాకీ తూటాకు గురయ్యారని తెలిపారు.

ఆ మహానీయుని పేరుతో ఆర్థిక సంవత్సరంలో ప్రతి పేదకు 100 రోజుల వేతన ఉపాధి లభించే విధంగా అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, జాతిపితను అవమానించి, మహాత్మా గాంధీ పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానానికి తార్కాణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు మానుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కాప్రా డివిజన్ ఉపాధ్యక్షులు జి. అరుణ్ కిరణ్,కాంగ్రెస్ నాయకులు జి. బాలయ్య, రామ్ చందర్, సత్యనారాయణ, జి. మణెమ్మ, జె గౌతమ్, బన్నీ, జయమ్మ, అన్విక్, ఎన్. కృష్ణ, సి. నర్సింహా, రామకృష్ణ, ఎన్. గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లను పరిశీలించిన పరిశీలకులు






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ దిశ) :** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఆలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో స్ట్రాంగ్ రూంలను, కౌంటింగ్ సెంటర్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి ఐఎఎస్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీలలో ఎన్నికల నియమావళి ననుసరించి స్ట్రాంగ్ రూంలను, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత ఆర్ఓలను పరిశీలకులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు,కౌంటింగ్ సెంటర్లలో కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై పలు సలహాలు సూచించారు. సెంటర్ల వద్ద తగిన బందోబస్తుతోపాటు స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులు సాంబశివరావు, సుగుణబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ ఎండి అనురాగ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానం



**కుషాయిగూడ, జనవరి 30, (తెలంగాణ దిశ) :** ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ (ఈసీఐఎల్) అనురాగ్ కుమార్ శుక్రవారం పదవి విరమణ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈసీఐఎల్ కంపెనీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ ఈసీఐఎల్ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమం కోసం అనురాగ్ కుమార్ చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎం. లక్ష్మణ్ గౌడ్, చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు డి. నాదం, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా కో కన్వీనర్ తాళ్ల బాలకృష్ణ గౌడ్, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, బిఎంఎస్ ఈసీఐఎల్ కార్మిక సంఘం నాయకులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జెన్ జెడ్ యుద్ధ భేరీ.. ఇప్పటికే 9 దేశాలు ఖతం

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ ట్రెండ్ మార్మోగుతోంది. 1995 నుంచి 2012 మధ్య జన్మించిన పిల్లలనే జనరేషన్ జెడ్ అని పిలుస్తుంటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటల్ విప్లవం, అధునాతన స్మార్ట్ ఫోన్ లు, ఇంటర్నెట్, ఏఐ యుగంలో వీళ్లు జన్మించారు. ఈ తరంలో జన్మించినవారు అంతకుముందు తరాలవారి వ్యవహారశైలికి భిన్నంగా ఉంటున్నారు. తమపై ప్రభుత్వాలు ఆంక్షలు విధించడాన్ని జెన్ జెడ్ అసలు అంగీకరించడం లేదుబల్గేరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో పెరిగిన అవినీతి ఆరోపణలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రాజీనామా చేసింది. జెన్-జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. బల్గేరియా ప్రభుత్వం 2026 ముసాయిదా బడ్జెట్‌ను రూపొందించింది. ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఈ బడ్జెట్‌ని రూపొందించారని యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. యువత ఆందోళనలు విరమించలేదు. ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం చేపట్టాలని నిర్ణయించింది. అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రాకముందే.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు.ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడానికి ముందే.. నిరసనకారుల గళాన్ని గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ముఖ్యంగా జనవరి 1న బల్గేరియా యూరోజోన్‌లో చేరేందుకు కేవలం 20 రోజులు మాత్రమే ఉన్న కీలక తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాల్లో అనూహ్య మలుపుగా మారింది. బల్గేరియాలో జెన్ జెడ్ సాగించిన అవినీతి వ్యతిరేక ఆందోళనల ధాటికి ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనమైంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తి కాకముందే.. తమ ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని గురువారం ప్రకటించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగడానికి కొద్దిసేపటి ముందే ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.బల్గేరియాలో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది యువజనులు బుధవారం దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్. ఈ బడ్జెట్ అవినీతిని కప్పిపుచ్చేందుకు రూపొందించిందని యువతరం తీవ్రంగా మండిపడింది. ఈ ముసాయిదాపై ఆగ్రహించిన నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం గత వారం ఈ ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఏ మాత్రం చల్లారలేదు. యువతరం అవినీతి, పాలన లోపాలపై నిరసన కొనసాగించడంతో.. జెలియాజ్‌కోవ్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీవ్రమైందిప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షం ప్రవేశ పెట్టడం, దేశవ్యాప్త నిరసనలతో ప్రజాగ్రహం పెరగడంతో ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్.. అధికార పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రాజీనామా చేయడమే సరైన నిర్ణయమని ప్రకటిస్తూ.. గురువారం తన రాజీనామాను సమర్పించారు. ఈ పరిణామం బల్గేరియా రాజకీయాల్లో అస్థిరతకు దారి తీసింది. పూర్తిస్థాయి ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం ఏడాది కూడా పూర్తి చేయకుండానే కూలిపోవడంతో.. దేశంలో ఆకస్మిక ఎన్నికలు అనివార్యం కానున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 2020లో బొయికో బోరిస్సోవ్ ప్రభుత్వాన్ని అవినీతి వ్యతిరేక నిరసనలు కూల్చినప్పటి నుంచి దేశంలో ఏడు ఎన్నికలు జరిగాయి. ఈసారి రాజీనామా చేయకముందు కూడా జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఐదు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొని గట్టెక్కింది. రాజీనామా తర్వాత కూడా మంత్రులు కొత్త మంత్రివర్గం ఎన్నికయ్యే వరకు తమ పాత్రలను కొనసాగిస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.జెన్ జెడ్ ఆందోళనలు బంగ్లాదేశ్ లోనూ చెలరేగాయి. అక్కడ కూడా ప్రభుత్వం కుప్పకూలింది. తాజాగా యువత చేతిలో నేపాల్ బలైంది. ఇప్పుడు పెరూ దేశం కూడా జెన్ జెడ్ ఆందోళనల ధాటికి అట్టుడుకిపోతుంది. ఈ సంవత్సరంలో మొత్తం 8 దేశాల్లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది. ఇండోనేషియాలో మొదలుపెట్టి ఇప్పుడు పెరూ వరకు వచ్చింది. సెప్టెంబర్ 27 న పెరూ రాజధాని లిమాలో వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి ఆ దేశ అధ్యక్షుడు దినా బోలువార్టే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్తమైన పరిస్థితులు నెలకున్నాయి. పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. లాఠీఛార్జీ చేశారు. అయితే పోలీసులపై నిరసనకారులు రాళ్లు రువ్వారు. పెన్షన్ సిస్టమ్ లో పలు మార్పులు చేసినందుకు ఈ ఆందోళనలు ప్రారంభమై నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొదట్లో ఇండోనేషియాలో ఆ తర్వాత నెథర్లాండ్స్ లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది.

# సమ్మక్క- సారలమ్మ దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్,జనవరి 30, (తెలంగాణ దిశ):** మేడారంలో సమ్మక్క, సారలమ్మలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను కుత్బుల్లా పూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ శుక్రవారం దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాం చిన మేడారం సమ్మక్క సారక్కతల్లి జాతర అని తెలిపారు. ఈ పవిత్ర సందర్భంలో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం కలగాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సమృద్ధిగా, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవార్లను మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. అనం తరం మేడారంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ , శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ ప్రముఖులతో మర్యాదపూర్వకంగా కలిశారు.



# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు





**కుత్బుల్లాపూర్, జనవరి 30, తెలంగాణ దిశ) :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్లలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.
గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డాక్టర్ జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్. పండరి రావు, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి. శివకుమార్, ఎండి. లాయక్, ఎండి. జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలప్ప,
రంగన్న, సిద్ధనోల్ల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి. నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ ,పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బిఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి. దశరథ్, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

## లాల్‌గడి మలక్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**అలియాబాద్, జనవరి 30, (తెలంగాణ దిశ) :** మేడ్చల్ నియోజకవర్గం, అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, అదే పార్టీ విజయానికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డిహరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గారు, అంజిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షులు తుంకి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**ఘట్కేసర్,జనవరి 30, (తెలంగాణ దిశ):** కుష్వాది నిర్మూలనపై నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం "వివక్షతను అంతం చేయడం, గౌరవాన్ని నిర్ధారించడం "అనే ప్రధాన అంశంతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలలో కుష్ఠ వ్యాధి నిర్మూలనపై ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు ఈఅవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా విజయవంతంగా ట్రీట్ మెంట్ తీసుకుంటున్న లెప్రసీ పేషంట్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ సత్యవతి, పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ శోభన, డిపిఎమ్ఓ సింహారాజు, పల్లె దావాఖన డాక్టర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.



# ఆ పిల్లల కలలు నెరవేరేనా?

బాంబు మోతలు, కుప్పకూలుతున్న భవనాలు, గగ్గోలు పెడుతున్న ప్రజలు, భయంతో పిల్లలహాహాకారాలు.. శవాల దిబ్బలు,రక్తం మడుగులు, తెగిపడిన అవయవాలు.. ఇంతటి భీకర పరిస్థితులకి స్వస్తి పలుకుతూ ఇజ్రాయిల్,గాజా పాలకుల మధ్యఇటీవల శాంతి (సీజ్‌ఫైర్) ఒప్పందం కుదిరింది. ఈ సమయంలో అక్కడి పిల్లలు దీని గురించి ఏమనుకుంటున్నారు? వారి ఆశలు, భయాలు ఏంటి? తాజా పరిస్థితుల్లో ఆ చిన్ని బుర్రల్లో మెదులుతున్న కొత్త ఆశలు ఏంటి?
ఈ రెండేళ్లల్లో ఇజ్రాయిల్ దాడులకి గాజాలో 20 వేల మంది పిల్లలు అశువులుబాశారు. సుమారు 60 వేల మంది పిల్లలు అవయవాలు కోల్పోయి జీవచ్ఛవాలుగా మారారు. 12 లక్షల మంది పిల్లలు ఆకలితో అలమటించారు. ఇంకా కళ్లు చెమర్చే, ఒళ్లు గగుర్పాటు చెందే దారుణాలు అక్కడ అనేకం జరిగాయి. ఇప్పుడు అక్కడ చాలామంది పిల్లలకు ఇల్లు లేదు. అమ్మానాన్న లేరు. తోబుట్టువులు లేరు. స్కూళ్లు లేవు. కుటుంబమే లేదు. ఎటు చూసినా నిరాశ, విషాదం తాండవిస్తోంది. ఈ పరిస్థితుల్లోనే ఆ పిల్లలు నిత్యం శాంతి కోసం కలలు గన్నారు.
రాషా అబ్దుల్లా.. యుద్ధం వేళ రాషా ఉత్తర గాజా నుంచి సురక్షిత ప్రాంతానికి చేరుకుంది. 12 ఏళ్ల ఈ పాప తాజా పరిస్థితులపై ఇలా మాట్లాడింది. 'సీజ్‌ఫైర్ ఒప్పందం కుదిరిందని విన్నప్పుడు ఎంత సంతోషమేసిందో మాటల్లో చెప్పలేను. ఇదంతా ఆగిపోతుంది అన్న ఆలోచన రాగానే ఏదో అద్భుతం జరిగినట్లు అనిపించింది. ఎందుకంటే ఇప్పుడు మేం మా ఇళ్లకి వెళ్లిపోతాం. మా నగరానికి చేరుకుంటాం. మేం పుట్టి, పెరిగిన ప్రాంతాన్ని విడిచిపెట్టి ఇక్కడ తలదాచుకున్నాం. మాకు అక్కడ ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. అవన్నీ ఇప్పటివరకు మిస్ అయ్యాం. 'ఉత్తర గాజా వైపు త్వరలోనే ప్రయాణిస్తాం' అన్న ఆలోచన ప్రతి రోజూ వచ్చేది. అది ఇప్పుడు నిజమయ్యింది. యుద్ధానికి, మారణహోమానికి ఎక్కడ బలౌతానో అని చాలా భయమేసింది. కానీ అవేమీ నాకు జరగలేదు. 'మా ఇంటికి ఎప్పుడు వెళతానో' అని ఎదురుచూడడమే ఇప్పుడు నా ఆశ' అంటోంది. రాషా లాంటి చిన్నారులు అక్కడ కోకొల్లలు. సర్వం కోల్పోయిన వారు కొందరు. జీవితం మీద కొత్త ఆశలు చిగురిస్తున్న వారు మరికొందరు.
అబ్బౌద్ అల్‌నూన్.. 13 ఏళ్ల అబ్బౌద్ ఉత్తర గాజా నుంచి ఈ ప్రాంతానికి వచ్చాడు. యుద్ధం గురించి తను ఏమన్నాడంటే.. 'యుద్ధ సమయంలో చాలా కష్టంగా అనిపించింది. ఈ యుద్ధంలో నా తమ్ముడ్ని కోల్పోయాను. దాడుల్లో నా ప్రియమైన వారు చాలామంది చనిపోయారు. తాజా ఒప్పందాలతో ఇప్పుడు మేం మా ఇళ్లకి, స్కూలుకి వెళతాం. నేనైతే పెద్దయ్యాక విదేశాలకి వెళతాను. నాకైతే ఈ రక్తపాతం ఆగినందుకు చాలా సంతోషంగా ఉంది' అంటున్నాడు.
తాజ్ అల్ ఖయద్.. 13 ఏళ్ల తాజ్, ఘర్షణల్లో సర్వం కోల్పోయిన సబ్ర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చింది. తను ఏమన్నదంటే.. 'యుద్ధానికి ముందు నేను బాగా చదువుకుని డాక్టరుని కావాలనుకున్నాను. కానీ ఈ యుద్ధం నన్ను చదువుకి దూరం చేసింది. ఇది సాఫీగా సాగిపోతున్న మా విద్యని చెల్లాచెదురుచేసింది. చదువు ఒక్కటే కాదు.. ఈ యుద్ధం మాకు సంబంధించిన అన్నింటికీ అంతరాయం కలిగించింది. ఇప్పుడు నేను మళ్లీ నా గాజా నగరానికి వెళ్తున్నాను. ఆ ఊహ ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. అక్కడికి వెళ్లాక మా కుటుంబాన్ని కలుస్తాను. ఫ్రెండ్స్‌ని చూస్తాను' అంటోంది. హమ్జ అల్ సౌశి.. అజ్ జవేదా నుంచి హమ్జ ఇక్కడికి వచ్చాడు. కుటుంబ అవసరాల కోసం వీధుల్లో తిరుగుతూ పిస్తా పప్పులు అమ్ముకుంటున్నాడు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు







**కుత్బుల్లాపూర్,జనవరి 30, తెలంగాణ దిశ) :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా షాపూర్ చౌరస్తాలోని మహాత్మ గాంధీ విగ్రహానికి టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, మహిళ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, సమానత్వం మార్గాలు నేటిసమాజానికి మరింత అవసరమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సాధ నలో గాంధీజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. సామాజి క ఐక్యత, సౌహార్దం పెంపొందించడంలో గాంధీజీ సిద్ధాంతాలు దారి దీపాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత గాంధీజీ విలువలను అవలంబించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శోభారాణి, జిల్లా నాయకురాళ్లు సరస్వతి, బోయ నారాయణమ్మ, బ్లాక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాజాల అర్చన, 131 డివిజన్ అధ్యక్షురాలు సుజాత, 130 డివిజన్ అధ్యక్షురాలు తులసి, 128 డివిజన్ అధ్యక్షురాలు కమల రాణి, సలోమి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30,(తెలంగాణ దిశ):** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఆలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు మురళీ, వేణులచే మొదటి స్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికలకు ఉపయోగించే సామాగ్రి సేకరణ, ఎన్నికలు జరిగే సమయంలో, ఎన్నికలు ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ అప్పగించే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి, ప్రతి పోలింగ్ స్టేషన్ లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు ఖచ్చితంగా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో కీలకమని పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



ఫారం12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైనింగ్ నిర్వహణ నోడల్ అధికారి విజయ్ కుమారి, బ్యాలెట్ బాక్స్ నిర్వహణ నోడల్ అధికారి సాంబశివ రావు, పోస్టల్ బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ దిశ) :** జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రధాన పార్టీలకురెబల్స్ బెడద తప్పదనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ బెడద ఎక్కువగానే ఉంది. కాంగ్రెస్ తో పాటు బిఆర్ఎస్, బిజెపిలకు రెబల్స్ బెడద తప్పేటట్టు లేదు. మున్సిపాలిటీల వారిగా అత్యధికంగా మూడు ప్రధాన పార్టీల నుంచి నామినేషన్లు దాఖలు కావడంతో పుర పోరు రసవత్తరంగా మారనుంది.

ఇందులో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 20 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 66, టిఆర్ఎస్ పార్టీ నుంచి 62, బిజెపి పార్టీ నుంచి 49 నామినేషన్లు దాఖలయ్యాయి. అదేవిధంగా ఎల్లంపేట మున్సిపా లిటీలో 24 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 95, బిఆర్ఎస్ నుంచి 76, బిజెపి నుంచి 56 నామినేషన్లు దాఖలు అయ్యాయి దీంతోపాటు మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి 82, బిఆర్ఎస్ నుంచి 78, బిజెపి నుంచి 49 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మూడు మున్సిపాలిటీలో అన్ని పార్టీల కంటే కాంగ్రెస్ నుంచి నామినేషన్లు దాఖలు చేసిన వారి సంఖ్య అధికంగా ఉంది. ప్రధాన పార్టీలతో పాటు మూడు మున్సిపాలిటీలలో స్వతంత్ర అభ్యర్థులుగా 75 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో అలియాబాద్ మున్సిపాలిటీ నుంచి 12, ఎల్లంపేట మున్సిపాలిటీ నుంచి 45, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ నుంచి 18 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

# మూడు మున్సిపాలిటీలలో 68 వార్డులకు 533 నామినేషన్లు

## - జిల్లాలో రసవత్తరంగా పుర పోరు






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ దిశ):** జిల్లాలోని మూడు మున్సిపాలిటీలో గత మూడు రోజులుగా 533 నామినేషన్లు దాఖలైనట్లు శుక్రవారం అధికారులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 144 ఎల్లంపేట మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 214 మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 175 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో పార్టీల వారీగా అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున 66 నామినేషన్లు, బిఆర్ఎస్ తరపున 62 నామినేషన్లు, బిజెపి తరఫున 49 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అదే విధంగా ఎల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున 95 నామినేషన్లు, బిఆర్ఎస్ తరఫున 76 నామినేషన్లు, బిజెపి తరఫున 56 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీటితో పాటు మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున 82 నామినేషన్లు, బిఆర్ఎస్ తరఫున 78 నామినేషన్లు, బిజెపి తరఫున 49 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా స్వతంత్ర అభ్యర్థులు 75 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో అలియాబాద్ మున్సిపాలిటీలో 12 నామినేషన్లు, ఎల్లంపేట మున్సిపాలిటీలో 45 నామినేషన్లు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 18 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. ఇతర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి ఎల్లంపేట మున్సిపాలిటీలో ఆరు నామినేషన్లు, మూడుచింతల పల్లి మున్సిపాలిటీలో రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీరితోపాటు మూడు మున్సిపాలిటీల పరిధిలో బిఎస్పి నుంచి ఆరు నామినేషన్లు, సిపిఐ(ఎం) నుంచి రెండు నామినేషన్లు, జనసేన నుంచి 10నామినేషన్లు, ఫార్వర్డ్ బ్లాక్ నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారంతో నామినేషన్ల ఘట్టం పూర్తికావడంతో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఆయా పార్టీల బీఫామ్ ల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో 68 స్థానాలకు 533 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 353 మంది అభ్యర్థులు 533 నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పుర పోరు రసవత్తరంగా మారనుంది.

# భూముల ధరలకు.. రెక్కలు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో 100% నుంచి 400% వరకు కూడా చేరుకోవచ్చు. ఈ మార్పులు ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా స్టాంప్, రిజిస్ట్రేషన్ విభాగం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరి, ఆమోదం కోసం వేచి ఉన్నాయి.రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ సవరణకు ముఖ్య కారణం. గత ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేదు, కాబట్టి ఈ మార్పులతో రూ.10 వేల కోట్లకు పైగా అదనపు నిధులు సమకూరవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో, భూమి సముపార్జన ధరలు, బ్యాంకు అంచనాలు, బహిరంగ వేలాల ఆధారంగా విలువలను నిర్ణయించాలని సూచిం చారు. ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పారదర్శకతను పెంచుతుంది, దీని వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగవచ్చుభూముల ధరల పెంపు సామాన్యులకు భారమవుతాయి, ముఖ్యంగా గాచిబౌలి, కొండాపూర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో భూమి కొనుగోలు ఖరీదైనదవుతుంది. అయితే, ఇది మార్కెట్‌ను స్థిరపరుస్తుంది, తప్పుడు లావాదేవీలను అరికడుతుంది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తికి సంబంధించి భూమి విలువలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది పట్టణాభివృద్ధికి దోహదపడుతుంది. పెట్టుబడిదారులు ముందుగానే చర్యలు తీసుకుంటే లాభాలు పొందవచ్చు. కానీ చిన్న రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు.గతంలో ఎన్నికలు, ఆర్థిక మందగమనం వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియ, ఇప్పుడు ఆర్థిక పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది. అయితే, అధిక పెరుగుదల వల్ల రియల్ ఎస్టేట్ మందగించకుండా చూడాలి, దీని కోసం ప్రభుత్వం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌లలో డిస్కౌంట్లు ఇవ్వవచ్చు.

# తెలంగాణలో డిజిటల్ హైవేలు!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ ఒటూ అందుబాటులోకి వస్తుంది.ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం ఎఐ టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.ఔఊ-44 పరిధిలోని నాగ్‌పూర్-హైదరా బాద్-బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మం-దేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.నేషనల్ హై వే ఆథారటీఆఫ్ ఇండియా, మోర్త్ వర్గాలు భవిష్యత్తులో మంజూరు చేసే అన్ని కొత్త జాతీయ రహదారుల్లో ఇదే సాంకేతికతను ఉపయోగిస్తామని స్పష్టం చేశాయి.ఏటీఎంఎస్ వ్యవస్థలో భాగంగా డిజిటల్ హైవేలపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. కృత్రిమ మేధ సాయంతో ఈ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయి. సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించి వేగం వంటి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘన వివరాలు ఏఐ ద్వారా తక్షణమే రికార్డు అవుతాయి. ఈ సమాచారం కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేరగానే నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే జరిమానా విధిస్తారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు!

**తిరుపతి,తెలంగాణ దిశ :** ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ.

# విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్లు మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం

## టీడబ్ల్యూజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య




**మహబూబ్ నగర్, జనవరి 30, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమిస్తామని, జర్నలిస్టుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వివి కన్వెన్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు వాకిటి అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా 4వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని, అయినప్పటికీ వారి సమస్యలను పాలక వర్గాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కేవలం 80 గజాల స్థలం కోసం జర్నలిస్టులు 30 ఏళ్లుగా నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులపై 360 డిగ్రీల విచారణ అనేది ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. జర్నలిస్టుల పట్ల పాలకుల తీరు శోచనీయమని విమర్శించారు.

### జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు

రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, జర్నలిస్టులకు నివాస స్థలాల కేటాయింపులో న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. హక్కుల కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ బండి విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు మంగళగిరి యాదగిరి, ఏముల నర్సింహులు, మహ్మద్ రఫీ తదితరులు మాట్లాడారు.

### ఉచిత వైద్యం, పరీక్షలు అందిస్తాం
### సుశృత హాస్పిటల్ ఎండీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు, సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచితంగా రక్త పరీక్షలు ఉచిత బిపి షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే జర్నలిస్టు కుటుంబాలకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల విధులు ఒత్తిడితో కూడుకున్నవని, ఈ వృత్తిలో ఉన్న వాళ్లకు షుగర్ , బీపీ రావడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కొందరు సీనియర్ జర్నలిస్టుల కోరిక మేరకు తన ఆసుపత్రిలో జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి నెల ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మెడిసిన్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.

### కాంగ్రెస్ గళాన్ని ప్రంచానికి చాటింది జర్నలిస్టు యోధులే
### డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



ఈ కార్యక్రమానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ వాదాన్ని కాంగ్రెస్ గలన్ని ప్రపంచానికి చాటింది జర్నలిస్టు యోధులైనని తెలిపారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే ముఖ్యమంత్రిని కల్పించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు. టీపిసిసి జనరల్ సెక్రటరీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. 10 లక్షల మేర ఆరోగ్య భీమా అందుతున్నదని తెలిపారు. తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి ఏ విధంగా జర్నలిస్టులకు అండదండగా ఉన్నారో, తాను కూడా అదే విధంగా జర్నలిస్టులను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనది గోల్డ్ స్పూన్ జీవితం కాదని అట్టడుగు స్థాయి నుండి వచ్చిన తనకు జర్నలిస్టు కుటుంబాల స్థితిగతులు తెలుసని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల డిమాండ్లపై చర్చిస్తుందని, తమ ప్రభుత్వ హయాంలో అమలు అయ్యే అవకాశం ఉందన్నారు.

### నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాకిటి అశోక్ కుమార్ (మన ఉదయం బ్యూరో), వర్కింగ్ ప్రసిడెంట్ గా గండిటి నరసింహులు (ప్రజా దర్బార్), ఉపాధ్యక్షులుగా పానుగంటి సురేందర్ (నిజాయితీ పత్రిక బ్యూరో), హరి ప్రసాద్, సుకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొలకలపల్లి గోపాల్ మహారాజ్, సహాయ కార్యదర్శులుగా ఎం. దాసు, ఖాజా మైనుద్దీన్, అశోక్ కుమార్, కోశాధికారిగా ఏముల నరసింహులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మంగళగిరి యాదగిరి, బండి విజయకుమార్, ఎండి రఫీ, జాతీయ కమిటీ సభ్యులుగా పసుపుల శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు ఎండి, మోయిస్, ఈసీ మెంబర్స్ గా కొమ్ము దామోదర్, జంగం దిలీప్ కుమార్, రఘు, కృష్ణ , గోపాల్ యాదవ్ , చందు, మేకల శ్రీనివాస్, అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రమాకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల్. నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర నాయకులు కుడితాడి బాబురావు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు,
పద్మనాభరావు, మహిళా జర్నలిస్టులు సాజిదా సికిందర్, సంధ్య తదితరులతో పాటు దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్ నగర్ నియోజక వర్గ మండలాల టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, వివిధ పత్రికలు, చానళ్ళ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 25 ఏళ్ల పాటు జర్నలిజం వృత్తి జీవితాన్ని పూర్తి చేసిన సీనియర్ జర్నలిస్టులను గుర్తించి మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# స్వర్ణగ్రామాలుగా సచివాలయాలు

విజయవాడ, : ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. వాటి పేర్లను స్వర్ణగ్రామం శాఖగా మార్చను నట్లు ప్రకటించారు. కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు. ఒకటి లేదా లేదు రోజుల్లో దీనికి సంబంధించి జీవో జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిల్లో చాలా మార్పులు చేస్తుండగా.. ఇప్పుడు పేరును మార్చడం చర్చనీయాంశంగా మారింది.అమరావతిలోని సచివాలయంలో బుధవారం కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా వాటి పేరును స్వర్ణగ్రామంగా త్వరలో మార్చుతున్నట్లు చంద్రబాబు స్పష్టతిచ్చారు. వీటి పేరును మార్చుతారనే ప్రచారం ఎప్పటినుంచో జరుగుతోంది. స్వర్ణంధ్ర విజన్-2047లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాను విజన్ యూనిట్లుగా ఉపయోగించుకోవాలని గతంలో చంద్రబాబు సూచించారు. విజన్ సాధించడంలో వీటి పాత్ర కీలకమని తెలిపారు. ఆ విజన్‌లో భాగంగా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక తయారుచేశారు. ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్చడం హాట్‌టాపిక్‌గా మారింది. గ్రామ స్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకముందు ఏదైనా ప్రభుత్వ సేవలు, సర్టిఫికేట్లు పొందాలంటే ఎమ్మార్వో ఆఫీస్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ రోజులపాటు తిరగాల్సి వచ్చేది. కానీ గ్రామ సచివాలయాలు వచ్చాక ఊర్లోనే ప్రజలు అన్నీ ప్రభుత్వ సేవలు పొందుతున్నారు. ఏదైనా సర్టిఫికేట్ కావాలన్నా ఇక్కడికి వెళ్లి దరఖాస్తు పెట్టుకుంటే వెంటనే మంజూరు చేస్తున్నారు. అందుకేకాకుండా సచివాలయ ఉద్యోగులు నేరుగా ఇంటికి వచ్చి సేవలు అందిస్తున్నారు.

# ఎమ్మెల్యేలు పనితీరు పై నెగిటివ్ ఉందా

విజయవాడ, : ప్రభుత్వ అధినేత తీసుకునే నిర్ణయాలు కొంత వరకే పనిచేస్తాయి. కానీ ఎమ్మెల్యేల పనితీరు మాత్రం తీవ్రంగా ప్రభావం చూపుతాయి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను మాత్రమే చూస్తారు. ఇప్పుడు కూటమి పార్టీలకు కూడా ఇదే తలనొప్పిగా మారింది. 164 స్థానాల్లో కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీలు గెలిచాయి. అది మొన్నటి ఎన్నికల్లో వరంగా కనిపించినా రానున్న ఎన్నికల్లో శాపంగా మారనున్నాయి. ఎందుకంటే ఖచ్చితంగా లోకల్ ఎమ్మెల్యేలపై ప్రతికూలత ఉంటుందన్నది వాస్తవం. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అన్ని సమస్యలను పరిష్కరించలేరు. అదేసమయంలో అనేక కొత్త సమస్యలు వచ్చిపడతాయి. వాటిని పరిష్కరించుకోవాలంటే ప్రభుత్వం నుంచి నిధులు అందడం లేదుగతంలో సంక్షేమ పథకాలు తక్కువగా.. అభివృద్ధి పనులకు ఎక్కువగా నిధులు వినియోగించేవారు. కానీ 2019 నుంచి ఆ పరిస్థితి మారింది. నాడు జగన్ ప్రభుత్వమైనా, నేడు కూటమి ప్రభుత్వమైనా సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించలేకపోతుంది. మరొకవైపు కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రధానంగా మారింది. దీంతో నిధులు, తీసుకు వచ్చిన అప్పులు రాజధాని అమరావతిలోనే కుమ్మరిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సయితం అమరావతికి తీసుకు వచ్చిన రుణాలను వేరే వాటికి ఉపయోగించలేమని, అలాగే తీసుకున్న అప్పులను కూడా కొన్నింటికే పరిమితం చేస్తామని పదే పదే చెబుతున్నారు.మరొకవైపు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పనులు జరగకపోవడంతో పాటు మద్యం, ఇసుక వంటి వాటిల్లో వేలుకాదు.. ఏకంగా చేతులే పెట్టేశారు.

# వాట్సాప్ లో టిక్కెట్ల బుకింగ్

విజయవాడ,: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది! ఇకపై ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు టికెట్లను వాట్సాప్ ద్వారానే సులభంగా బుక్ చేసుకోవచ్చు. 9552300009 నంబర్‌కు 'ఊఎ' అని మెసేజ్ పంపి, ప్రయాణ వివరాలు అందించి, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేస్తే చాలు. టికెట్ మీ వాట్సాప్‌కే వస్తుంది. ఈ కొత్త సేవను ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆర్టీసీ సూచిస్తోంది. ప్రయాణికులు నిమిషాల వ్యవధిలోనే బసు టికెట్లను బుక్ చేసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల టికెట్లను వాట్సాప్ (మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఆర్టీసీ యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.. కానీ ఇకపై వాట్సాప్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా చాలా సులభంగా ఈ టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు ఏపీఎస్‌ఆర్టీసీ ట్వీట్ చేసింది.. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో టికెట్లను వాట్సాప్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో చెబుతూ వివరాలు కూడా ప్రస్తావించారు.ప్రయాణికులు 9552300009 నంబర్‌ను సేవ్ చేసుకోవాలి.. అనంతరం ఆ నంబర్‌కు వాట్సాప్‌లో ఊఎ మెసేజ్ పంపాలి. అప్పుడు కొన్ని ఆప్షన్స్ వస్తాయి.. అందులో అష్ట్రనీబవ ావతీలతిఇవ ను ఎంచుకోవాలి. ఒఖాఖీఅ ావతీలతిఇవబ ఆప్షన్‌ను ఎంచుకుని..టిక్కెట్ బుకింగ్‌ను ఎంపిక చేసుకుకోవాలి. అక్కడ ప్రయాణానికి సంబంధించిన వివరాలు (ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో) సమాచారం ఎంటర్ చేయాలి. బుక్ చేసుకోవచ్చని ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు బస్ స్టేషన్లు, రిజర్వేషన్ కౌంటర్లు, ఎంక్వైరీ కౌంటర్లు, బస్ స్టేషన్లతో పాటుగా అవసరమైన చోట స్టిక్కర్లు, బ్యానర్లు ప్రదర్శించనున్నారు. బస్సుల్లో కూడా స్టిక్కర్లు అంటించి వాట్సాప్ నంబర్ 9552300009 (మన మిత్ర) ద్వారా ఆర్టీసీ బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చని ప్రచారం కల్పించనున్నారు.

# బుల్లెట్ ట్రైన్ పై అప్ డేట్...



తిరుపతి, : ఏపీ మీదుగా హైస్పీడ్ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. హైదరాబాద్ – బెంగళూరు మార్గంలో బుల్లెట్ రైలు నడపాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అందులో భాగంగా ఈ మార్గంలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో మంగళవారం భూ పరీక్షలు నిర్వహించారు. ప్రతిపాదిత బుల్లెట్ రైల్వే లైన్ అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే అవకాశం ఉండటంతో.. నిపుణులు పలుచోట్ల మట్టిని సేకరించి.. పరీక్షలు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఏపీలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. దక్షిణాదిలో పెద్ద నగరాలైన హైదరాబాద్ – బెంగళూరు, అలాగే హైదరాబాద్ – చెన్నై నగరాల మధ్య బుల్లెట్ రైలు నడపాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అనుగుణంగా ఈ మార్గాల్లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. హైదరాబాద్ – బెంగళూరు బుల్లెట్ రైల్వే లైన్ ఏపీలోని అనంతపురం జిల్లా మీదుగా వెళ్తుంది. అలాగే హైదరాబాద్ – చెన్నై బుల్లెట్ రైల్వే లైన్ గుంటూరు జిల్లా మీదుగా వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం అధికారులు కసరత్తు మొదలెట్టారుఅందులో భాగంగా అనంతపురం జిల్లాలో పరీక్షలు నిర్వహించారు. హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం భూసామర్థ్యాన్ని నిర్ధారించేందుకు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం రోజున మట్టి పరీక్షలు చేశారు. అనంతపురం రూరల్ మండలం, బుక్కరాయసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలతో పాటుగా, సిద్దరాంపురం పరిసరాల్లో నిపుణుల బృందం మట్టి పరీక్షలు నిర్వహించింది. 40 పాయింట్ల వద్ద నుంచి మట్టి నమూనాలను సేకరించినట్లు సమాచారం. మరోవైపు దక్షిణాదిలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతిలను అనుసంధానం చేస్తూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గత కొంతకాలంగా కేంద్రానికి ప్రతిపాదిస్తున్నారు. ఈ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే కూడా మొదలైందని ఇటీవల సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖపట్నంలో జరిగిన ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ 2025లో భాగంగా చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దక్షిణ భారతదేశానికి కూడా బుల్లె?ట్ రైలు వస్తుందని చంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు. సర్వే కూడా పూర్తైందని.. హైదరాబాద్, చెన్నై, అమరావతి, బెంగళూరును కలుపుతూ దీనిని ఏర్పాటు చేస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ నాలుగు నగరాల జనాభా కోట్లల్లో ఉందన్న చంద్రబాబు.. వీటిని అనుసంధానం చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా, అతిపెద్ద మార్కెట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బుల్లెట్ రైలు వస్తే దక్షిణాది ప్రాంత అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు మన దేశంలో తొలి బుల్లెట్ రైలును ముంబయి– అహ్మదాబాద్ మధ్య ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే దక్షిణాది లోనూ బుల్లెట్‌రైలు ఏర్పాటు చేస్తే.. నాలుగు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని... వాణిజ్యం, వ్యాపారం. వర్తకం, సాంస్కృతిక, పర్యాటకంగా నాలుగు ప్రాంతాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

# భూసేకరణ ఇబ్బందులతో నిలిచిన ప్రాజెక్టులు..!

హైదరాబాద్: ప్రాజెక్టులను ప్రతిపాదించాలి? భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలి? ఆ తర్వాత టెండర్లు ఖరారు చేయాలి? కానీ కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులకు భూములు లేకుండానే, టెండర్లు ఖరారు చేయడం ఆనవాయితీగా మారింది. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో చేస్తున్న హడావుడి మాత్రం అంచనాలకు మించిపోతున్నది. ఇప్పటివరకు ప్రతిపాదించిన ప్రాజెక్టులు కాగితాలు దాటకముందే, అనుమతులు, డిజైన్లు ఖరారు చేసి, టెండర్లు ఆహ్వానించి కాంట్రాక్టర్లకు పనులన్నీ కట్టబెట్టడం వరకు చకచకా సాగిపోతున్నాయి. ఆ తర్వాత భూసేకరణలో బాధితులు చెప్పే అభ్యంతరాలతో ప్రాజెక్టులు ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి.

కోర్టులను ఆశ్రయించి, వందలాది కేసులు..: హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ఈ రెండు కీలక ప్రాజెక్టుల విషయంలో వందలాది మంది కోర్టులను ఆశ్రయించి, ప్రాజెక్టులకు భూములు ఇచ్చే అంశంలో వెనుకడుగు వేస్తున్నారు. ప్రభుత్వ ఒత్తిడితో మాత్రం హెచ్‌ఎండీఏ టెండర్లను ఆహ్వానించడం, వాటిని ఖరారు చేసి కంపెనీలకు కట్టబెట్టడం సర్వసాధారణంగా మారింది. ప్రాజెక్టులకు అవసరమైన భూములు లేకుండానే ప్రాజెక్టులకు టెండర్లను పిలిచి జనాలను మభ్యపెడుతుందే తప్ప.. ప్రతిపాదనల్లో ఎలాంటి పురోగతి ఉండటం లేదని రావిర్యాల గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 విషయంలోనే తేటతెల్లమైంది. ఈ ప్రాజెక్టు కోసం వందలాది ఎకరాల పంట పొలాలను లక్ష్యంగా చేసుకుని భూసేకరణ ప్రక్రియ మొదలు పెట్టింది.అదే సమయంలోనే టెండర్లు ఖరారు చేసి ఓ వివాదాస్పద కంపెనీకి పనులు కూడా అప్పగించింది. కానీ ఇప్పటికీ ఈ ప్రాజెక్టుపై హైకోర్టులో వాదనలను బాధితులు వినిపిస్తూనే ఉన్నారు. ఇక ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు అంశంలో ఏకంగా 1000 మంది ప్రాజెక్టుకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించి, వారి ఆస్తులకు రక్షణ పొందుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం మరోసారి టెండర్లు ఖరారు చేసి, ఓ కంపెనీకి కట్టబెట్టే పనిలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోఫైనాన్షియల్, టెక్నికల్ బిడ్డింగ్‌లను కొలిక్కి తీసుకు రానున్నారు. ఇలా ప్రాజెక్టుల విషయంలో టెండర్లతో బాధితులను ఆందోళనకు గురి చేస్తోంది. కోకాపేట నుంచి పరిగి వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలోనూ హెచ్‌ఎండీఏకు రైతుల నుంచి తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లతో ఒరిగేదేమీ లేదని చెబుతున్నా? అభ్యంతరాలను స్వీకరిస్తున్నా మని చెప్పి? టెండర్లు ఆహ్వానించే పనిలో అధికారులు ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే శామీర్‌పేట–జేబీఎస్, ఎగ్జిట్ నంబర్..13 నుంచి ఫ్యూచర్ సిటీ వరకు, కోకాపేట నుంచి పరిగి మండలం చిట్యాల వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లను వేలకోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు ప్రతిపాదించింది. అవసరమైన భూముల సేకరణ జరగకుండానే, హెచ్‌ఎండీఏ మాత్రం టెండర్లు ఖరారు చేసే పనిలో ఉంది.

# అటు నీళ్లు.. ఇటు బీళ్లు



హైదరాబాద్,తెలంగాణ దిశ :బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ చేసిన నీటి కేటాయింపులను మార్చడానికి వీల్లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చారిత్రక రక్షణలు ఉన్నాయి. ఆ నీటి కేటాయింపులను యథావిధిగా కొనసాగించాలి'- ఇదీ కృష్ణా జలాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇటీవల ట్రిబ్యునల్ ఎదుట చేసిన వాదన. తెలంగాణ నీటిహక్కులకు రక్షణ కల్పించకుండా పోలవరం-నల్లమలసాగర్ (పీఎన్) లింకు ప్రాజెక్టుకు అనుమతిస్తే, రేపటిరోజున గోదావరి బేసిన్‌లోనూ ఇదే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉన్నది. రాష్ట్ర సాగునీటి హక్కులకు తీవ్ర విఘాతం వాటిల్లనున్నది.

గోదావరి నదీ జలాల పంపిణీ కోసం బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేశారు. ఈ ట్రిబ్యునల్ 1980లో అవార్డు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి జలాల్లో 1,486 టీఎంసీలను కేటాయించింది. అందు లో తెలంగాణ వాటా 968 టీఎంసీలు, ఏపీ వాటా 518 టీఎంసీలు. అయితే ఆ కేటాయింపులు చెల్లబోవని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి ఏపీ అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నది. ఏపీకి 775 టీఎంసీలకుపైగా కేటాయించాలని పట్టుబడుతున్నది. అందుకోసం వ్యూ హాత్మకంగా ముందుకు సాగుతున్నది. ఇప్పటికే ట్రిబ్యునల్ ఏర్పాటుచేయాలని కోరుతూ కేంద్రానికి ఫిర్యాదు చేసింది. మరోవైపు, పోలవరం-నల్లమలసాగర్ (పీఎన్) లింకు ప్రాజెక్టును చేపట్టేందుకు దూకుడుగా ముందుకు సాగుతున్నది. ఈ లింకు ప్రాజెక్టును ముందస్తుగా మొదలుపెట్టి చారిత్రక రక్షణలు పొందేందుకు ఎత్తులు వేస్తున్నది. తద్వారా గోదావరి జలాల్లో ఎక్కువ వాటా పొందాలన్నదే ఏపీ అసలు ఉద్దేశమని తేటతెల్లమవుతున్నది. ప్రాజెక్టుకు అదే జరిగితే ఎగువన తెలంగాణకే తీరని నష్టం వాటిల్లనున్నది. గోదావరి జలాల్లో వాటాకు గండిపడటమే కాక, భవిష్యత్తులో ప్రాజెక్టులు చేపట్టేందుకు సైతం పెనుముప్పుగా మారనున్నది.

ఇవీ చారిత్రక రక్షణలు: నదీజలాలను వినియోగించుకునే రాష్ట్రాలు ప్రాజెక్టులను నిర్మించుకోవడం పరిపాటి. నీటివాటాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఆర్థిక వెసులుబాటును బట్టి కొన్ని రాష్ట్రాలు ముందుగా, మరికొన్ని రాష్ట్రాలు ఆలస్యంగా నిర్మించుకోవచ్చు. అయినప్పటికీ, ట్రిబ్యునళ్ల ఏర్పాటుకు ముందే నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉన్న, నిర్మాణంలో కొనసాగుతున్న, ప్రతిపాదిత ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల్లో ట్రిబ్యునళ్లు తొలి ప్రాధాన్యమిస్తాయి. కృష్ణా జలాల్లో ఇదే తరహాలో గతంలో ఏపీ భారీగా లబ్ధి పొందింది. కృష్ణా డెల్టాకు 183 టీఎంసీలు, కేసీ (కర్నూలు-కడప) కెనాల్‌కు 39 టీఎంసీలు తదితర ప్రాజెక్టులకు చారిత్రక రక్షణల కింద నీటిని కేటాయించుకున్నది. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీ కోసం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ విచారణలోనూ ఇదే విషయాన్ని ఏపీ పదే పదే నొక్కిచెప్తున్నది. కృష్ణా జలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్-1 (కేడబ్ల్యూడీటీ), ట్రిబ్యునల్-2 చేసిన కేటాయింపులను ఎట్టి పరిస్థితుల్లో మార్చకూడదని వాదనలు వినిపిస్తున్నది. ఆ నీటి కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నది.

ఇప్పటికే ట్రిబ్యునల్ కోసం కేంద్రానికి ఫిర్యాదు: పోలవరం వద్ద లభ్యతలో సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) 2023లో హైడ్రాలజీ స్టడీ నిర్వహించింది. పోలవరం వద్ద నీటి లభ్యత 496 టీఎంసీలని లెక్క తేల్చింది. అందులో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నీటి వినియోగాలకు 449.78 టీఎంసీలు సరిపోతాయని కూడా స్పష్టంగా పేర్కొన్నది. అయితే. సీడబ్ల్యూసీ లెకలపై ఏపీ అభ్యంతరం తెలిపింది. అక్కడితో ఆగకుండా అసలు గోదావరి నీటి కేటాయింపులే తప్పంటూ కొత్తవాదం ముందుకు తెచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తెలంగాణకు ఎకువ నీటిని కేటాయించిందని, వాస్తవంగా తమకే ఎకువ వాటా రావాలని ఏ పీ వాదిస్తున్నది. మొత్తంగా 1,486 టీఎంసీల్లో 775 టీఎంసీలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నది. పోలవరం వద్ద అవసరాలుపోనూ మిగులు జలాలతోనే బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నామని గతంలోనే వెల్లడిచింది. అందులో భాగంగా గోదావరి జలాల పంపిణీ కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956 సెక్షన్ 5 ప్రకారం ఇప్పటికే కేంద్రానికి ఏపీ ఫిర్యాదుచేసింది. అది కేంద్రం పరిశీలనలోనే ఉన్నది. ఏదైనా రాష్ట్రం నీటి కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేస్తే కేంద్రం ట్రిబ్యునల్ ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఏపీ చేసిన ఫిర్యాదు కేంద్రం పరిశీలనలో ఉన్నది. ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసే అవకాశమూ ఉన్నదని తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఆలోగానే పీఎన్ లింకు ప్రాజెక్టును ప్రారంభించాలనేది ఏపీ ఎత్తుగడగా తెలుస్తున్నది. తద్వారా ప్రాజెక్టుకు రక్షణ పొందే అవకాశమూ ఏర్పడుతుందని నీటిరంగనిపుణులు వివరిస్తున్నారు.

తెలంగాణ నీటిహక్కులకు గొడ్డలిపెట్టు: సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటామని ఏపీ నమ్మబలుకుతున్నది. కానీ, గోదావరిలో వరదపై ఇప్పటివరకు శాస్త్రీయ లెక్కలే లేవు. ఆ లెకలు తేలకుండా కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులకు లింక్ చేయడం అక్రమం. అదీగాక బేసిన్‌లోని రాష్ట్రాల నీటిహక్కులకు తీరని నష్టం వాటిల్లుతుంది. పీఎన్ లింకు మరీ ముఖ్యంగా తెలంగాణకు గొడ్డలిపెట్టులా మారనున్నది. ఎలాగంటే గోదావరి జలాల్లో బచావత్ ట్రిబ్యునల్ తెలంగాణకు 968 టీఎంసీలు కేటాయించింది. రాష్ట్ర ఏర్పాటు నాటికి అందులో 200 టీఎంసీలకు మించి వాడుకున్నది లేదు. మిగతా కేటాయింపులన్నీ కాగితాల మీదనే ఉన్నాయి. అందుకు ఇచ్చంపల్లి ప్రాజెక్టు సజీవ సాక్ష్యం. రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరిలో ట్రిబ్యునల్ కేటాయింపులకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టింది. కాళేశ్వరం, సీతమ్మసాగర్, మోడికుంట, చనాక కొరాట, సమ్మక్కసాగర్ తదితర ప్రాజెక్టులు చేపట్టడమేగాక, దాదాపు 467 టీఎంసీలకు కేంద్ర సంస్థల నుంచి అనుమతులు తీసుకొచ్చింది. మొత్తంగా 833 టీఎంసీల వినియోగానికి ప్రాజెక్టులు చేపట్టింది. మిగిలిన నికర జలాలను భవిష్యత్తు అవసరాల కోసమని ప్రణాళికలు సైతం చేసింది. ప్రస్తుతం తెలంగాణ ప్రాజెక్టులు పూర్తికాలేదు. ఆ మేరకు నీటి వినియోగం ప్రారంభం కాలేదు. తెలంగాణే కాదు ఎగువ ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర సైతం పూర్తిస్థాయి కేటాయింపుల మేరకు వినియోగించుకోవడం లేదు. ఫలితంగానే గోదావరిలో వరద వస్తున్నది. ఎగువ రాష్ట్రాలు కేటాయింపుల మేరకు వాడుకుంటే గోదావరిలో వరద ప్రవాహాలు తగ్గిపోతాయి. కానీ, ఏపీ వరద పేరిట ప్రాజెక్టును చేపట్టేందుకు సిద్ధమైంది. అదే జరిగితే ఏపీకి ఆ మేరకు హ క్కు లు లభిస్తాయి. రేపటిరోజున ఎగువ రాష్ట్రాలు క్రమం తప్పకుండా దిగువ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నికర జలాల ఆధారంగానే తెలంగా ణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంపై ఏపీ ఇప్పటికే అనేక ఫిర్యాదులు కేంద్రానికి చే సింది. రేపటి రోజున పీఎన్ లింకు నిర్మాణం పూర్తయితే ఏపీకి హక్కులు లభిస్తాయి. కేంద్ర సంస్థలు సైతం దిగువన ఏపీ ప్రాజెక్టులపై ఉన్న ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటూ ఎగువన తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇది తెలంగాణ హక్కులకు తీరని నష్టంగా మారుతుంది. దిగువ ప్రాజెక్టులకు నీటిని వదులుతూ ఎగువ రాష్ట్రాలు నీటిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఆ మేరకు ఆపరేషన్ ప్రొటోకాల్‌ను పాటించాల్సి ఉంటుంది.

నేడు గోదావరిలోనూ అదే ఎత్తుగడ!: కృష్ణా జలాల్లో అనుసరించిన విధానాన్నే గోదావరి జలాల్లోనూ అమలుచేసేందుకు ఏపీ వ్యూహాత్మకంగానే ముందుకు సాగుతున్నది. చారిత్రక రక్షణల కింద గోదావరి జలాలనూ కొల్లగొట్టే ఎత్తుగడలు అనుసరిస్తున్నది. అందులో భాగంగానే పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టును చేపట్టేందుకు శరవేగంగా ముందుకు సాగుతున్నది. వరద జలాలనే వాడుకుంటామని ఏపీ బుకాయిస్తున్నది. వరద జలాల్లో 200 టీఎంసీలను పోలవరం-ప్రకాశం (కృష్ణా)- బొల్లాపల్లి రిజర్వాయర్ మీదుగా వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమలసాగర్‌కు మళ్లించేందుకు పీఎన్‌లింకు ప్రాజెక్టును చేపట్టింది. ప్రస్తుతానికి 50 టీఎంసీలను మళ్లిస్తామని, మిగతా 150 టీఎంసీలను భవిష్యత్తులో బనకచర్లకు లేదంటే పెన్నా బేసిన్‌లోని సోమశిల లింకు ప్రాజెక్టు పీఎఫ్ఆర్ (ప్రీ ఫిజబులిటీ రిపోర్టు)ను ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. 2017 మార్గదర్శకాల ప్రకారం పీఎఫ్ఆర్‌కు సూత్రప్రా య అంగీకారం లభించిన తరువాతే డీపీఆర్ తయారుచేయాలి. కానీ, ఏపీ మాత్రం పీఎఫ్ఆర్‌కు ఎలాంటి ఆమోదం లభించకముందే పీఎన్ఎల్‌పీ డీపీఆర్ తయారీకి సిద్ధమైంది. టెండర్ల ప్రక్రియను సైతం పూర్తి చేసింది

# టీ రేషన్ యాప్...



నిజామాబాద్,తెలంగాణ దిశ :తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డ్ ఉన్నవారి సౌకర్యం కోసం 'టీ-రేషన్' అనే అత్యాధునిక మొబైల్ యాప్‌ను ఇటీవల ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా రేషన్ సేవలను ఇంటి నుంచే సులభంగా పరిశీలించవచ్చు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా. సాంకేతికత ఆధారంగా రూపొందించిన ఈ యాప్, పౌరులకు పారదర్శకతను, సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ యాప్ ప్రధాన లక్ష్యం ఏమిటంటే, రేషన్ షాపులకు వెళ్లి ఎదురుచూడాల్సిన ఇబ్బందులను తగ్గిస్తుంది. మొబైల్‌లోనే అన్ని వివరాలు కనిపిస్తాయి. సమయం, శ్రమ ఆదా అవుతాయి.'టీ?రేషన్' యాప్ లో అన్ని ముఖ్య సమాచారం తెలుగు భాషలో లభిస్తుంది, కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు కూడా అర్థమవుతుంది. మీ రేషన్ కార్డు యాక్టివ్‌గా ఉందా లేదా సస్పెండెడ్‌గా ఉందా అనేది తక్షణం తెలుసుకోవచ్చు. కార్డు ఆధార్‌తో సరిగ్గా లింక్ అయిందా లేదా పెండింగ్‌లో ఉందా అని తిరిగి చూడవచ్చు. మీ రేషన్ డీలర్ సంప్రదింపు నంబర్, షాప్ అడ్రస్, లొకేషన్ మ్యాప్‌తో కలిపి చూడొచ్చు. నెలవారీ రేషన్ కోటా, ఇప్పటివరకు ఎంత సరుక్కు (బియ్యం, చనా దాలు మొదలైనవి) పొందారో, మిగిలిన మొత్తం అంతా క్లియర్‌గా కనిపిస్తాయి. మునుపటి నెలల డ్రా వివరాలు, కొత్త అప్‌డేట్‌ల గుర్తింపు నోటిఫికేషన్లు. ఈ ఫీచర్లు ఈ కేవైసీ ప్రక్రియలతో ముడిపడి ఉంటాయి, కాబట్టి డేటా కచ్చితంగా ఉంటుంది.యాప్‌ను ఉపయోగించడం చాలా సులభం. గూగుల్ ప్లే స్టోర్‌లో 'టీ?రేషన్' టైప్ చేసి శోధించండి. అధికారిక యాప్‌ను ఫ్రీగా ఇన్‌స్టాల్ చేయండి. మొదటిసారి ఓపెన్ చేసినప్పుడు మీ రేషన్ కార్డు నంబర్ లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ చేయండి. మొబైల్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై చేయండి. లాగిన్ అయిన తర్వాత మెయిన్ స్క్రీన్‌లో అన్ని వివరాలు కనిపిస్తాయి. మెనూల ద్వారా స్పెసిఫిక్ సెక్షన్లకు వెళ్లవచ్చు. అండ్రాయిడ్, ఐఓఎ రెండింటిలోనూ త్వరలో అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ లేకపోతే ఆఫ్‌లైన్ మోడ్‌లో కూడా కొన్ని ఫీచర్లు పనిచేస్తాయి.ఈ యాప్ రేషన్ వ్యవస్థలో పారదర్శకతను బలోపేతం చేస్తుంది. లబ్ధిదారులు తమ కోటాను పూర్తిగా పొందుతున్నారా అని తనిఖీ చేసుకోవచ్చు, డీలర్లపై దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం లక్ష్యం పీడీఎస్(పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్)ను డిజిటల్‌గా మార్చడం. ఇది మహిళలు, రోజువారీ కూలీలు, గ్రామీణ ప్రజలకు మరింత సహాయకరం. ఏదైనా సమస్యలు ఉంటే యాప్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు.తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌లో ముందంజలో ఉంది. ఇటీవల మీసేవా వాట్సాప్ ఆప్ ద్వారా సర్వీసులు ఆర్డర్ చేయడం, యూరియా యాప్ ద్వారా ఎరువులు ట్రాక్ చేయడం అందుబాటులోకి వచ్చాయి. 'టీ?రేషన్' కూడా ఇలాంటి డిజిటల్ పరివర్తనలో భాగం.

# ఏఐ దాహం తీర్చతరమా?



### విలువైన నీటి వనరులను కోల్పోతున్న భూమి

### డాటా సెంటర్లకు భారీగా నీటి వినియోగం అవసరం

వాషింగ్టన్: కృత్రిమ మేధ (ఏఐ) మన జీవితాల్లో భాగంగా అల్లుకుపోతున్నది. చాట్‌బాట్స్ నుంచి ట్కక్లైమేట్ మోడల్స్ వరకు మనకు సేవలందిస్తున్నాయి. వీటి కోసం భౌతిక సదుపాయాలు విస్తరిస్తున్నాయి. ఈ ఏఐ బూమ్‌తోపాటు నీటికి కూడా డిమాండ్ పెరుగుతున్నది. ఇప్పటి వరకు ఈ రంగం వినియోగించే విద్యుత్తు గురించి మాత్రమే చర్చ జరుగుతున్నది. కానీ పరిశోధకుల అధ్యయనం లో ఈ రంగం తాజా నీటిని అత్యధికంగా వినియోగించుకుంటున్నదని వెల్లడైంది. కరువుకాటకాలు, వర్షపాతం కొరత వల్ల నీటి కోసం సమస్యను ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో భారత్ కూడా ఉంది. చాట్‌జీపీ టీ, గూగుల్ జెమినీ వంటి ఏఐ సిస్టమ్స్‌కు సంబంధించిన డాటా సెంటర్లు అత్యధిక నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఉన్నాయి. ఏఐకి అంత దాహం ఎందుకు?: సర్వర్లతో కూడిన భారీ డాటా సెంటర్లపై ఏఐ మోడల్స్ ఆధారపడతాయి. ఈ సర్వర్లు నిరంతరం, అన్ని వేళలా పని చేస్తాయి. ఉష్ణాన్ని విడుదల చేస్తాయి. కాబట్టి వాటిని చల్లబరచవలసి ఉంటుంది. అత్యధిక కూలింగ్ సిస్టమ్స్ ఇప్పటి కీ భారీగా తాజా నీటిపైనే ఆధారపడుతున్నాయి. ఈ విధంగా ఉపయోగించిన నీటిలో చాలా వరకు ఆవిరిగా మారిపోతుంది లేదా వ్యర్థ జలంగా మారుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 45 శాతం డాటా సెంటర్లు నదీ తీర ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఈ ప్రాం తాలు ఇప్పటికే నీటి లభ్యత విషయంలో తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటు న్నాయి. కేవలం అమెరికాలోని డాటా సెంటర్లు 2023లో 6,600 కోట్ల లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. నీటికి సంబంధించిన ఆందోళన డాటా సెంటర్లు ప్రత్యక్షంగా వినియోగించుకునే నీటికి మాత్రమే పరిమితం కాదు, విద్యుత్తు ఉత్పత్తి కోసం పరోక్షంగా వినియోగించుకునే నీటి విషయంలో కూడా ఆందోళన ఉంది.100 పదాలకు ఓ సీసా నీరు వినియోగం: ప్రపంచ వ్యాప్తంగా ఏఐ పెట్టుబడులు పెరుగుతున్న తరుణంలో ఈ అధ్యయన నివేదిక వచ్చిం ది. 100 పదాల ఏఐ ప్రాంప్ట్ కోసం దాదాపు ఒక సీసా నీరు ఖర్చవుతు ందని శాస్త్రవేత్తలు చెప్పారు. భారత్, చైనా, స్పెయిన్, జర్మనీ వంటి దేశాల్లో డాటా సెంటర్ల సామర్థ్యం పెరుగుదలకు నీటి లభ్యత సమస్య ఎదురవుతుందని ఈ నివేదిక తెలిపింది. భారత దేశంలో నీటి సమస్య పెరుగుతుండటం వాస్తవం, అదే సమయంలో ఏఐ కోసం డిమాండ్, ప్రజాదరణ కూడా పెరుగుతున్నాయి.

# గన్నవరంలో వంశీకి కలిసొచ్చేనా?



విజయవాడ,తెలంగాణ దిశ : గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి.ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జుట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది.వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశ మైంది.

వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది. గన్నవరం టీడీపీలో నెలకొన్న అసంతృప్తులను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## ఫిట్ ఇండియా మిషన్ ద్వారా యూవతకు క్రీడలు, ఆరోగ్యం పై చైతన్యం

జయశంకర్ భూపాలపల్లి. ,(ప్రజాక్రాంతి): ఫిట్ ఇండియా మిషన్ పిలుపు మేరకు "సండేస్ ఆన్ బైస్కిల్" కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించి, ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బైస్కిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతపై ప్రజలకు సందేశం ఇచ్చారు.ఈ సందర్భేగా చిర్రా రఘు మాట్లాడుతూ,

రోజువారీ జీవితంలో సైక్లింగ్‌ను అలవాటుగా మార్చుకోవడం ద్వారా శారీరక ద ృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ ఫిట్ ఇండియా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతాం- వొడితెల ప్రణవ్

హుజురాబాద్‌: కాంగ్రెస్ ప్రజాపాలనలో పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామాల్లో నూతనంగా కొలువుదిరిన గ్రామ పంచాయతీల పాలకవర్గ నూతన ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. గ్రామాల్లో నెలకున్న సమస్యలకు, వాటి పరిష్కారానికి వారధి గా గ్రామ సర్పంచుల పాలన కొనసాగించాలని ప్రణవ్ కోరారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాల ని, సమస్యలపై ఈ ప్రాంత బిడ్డగా తన దృష్టికి తీసుకొస్తే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ నిధులు కేటాయిస్తామని తెలిపారు.



# ఇక సర్కారీ మెట్రో..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో హోల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ.2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు.ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటు ందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలా పాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ.2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు

# రజకులకు ధోబీ బాధ్యతెప్పుడో?



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రజకుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన 102 జీవోనూ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ అటకెక్కించింది. ప్రభుత్వ సంస్థల్లో బట్టలుతికే పని రజకులకే అప్పగిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. దానిని అమలు చేయకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ తీవ్ర తాత్సారం చేస్తున్నది. అమలు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్నది లేదని రజకసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ గురుకులాలు, వైద్యశాలలు తదితర ప్రభుత్వసంస్థల్లో బట్టలు ఉతికే పనులను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. అయితే ఆర్థిక స్థోమత లేని రజకులు ఆ పనులను పొందలేకపోతున్నారు. అదేసమయంలో స్థోమత కలిగిన ఇతర కులాలు, వర్గాలు కాంట్రాక్టు పనులను చేస్తుండగా, రజకులు వారివద్దే కూలీలుగా కాలం వెల్లదీస్తున్న దుస్థితి. ఈ నేపథ్యంలో ప్రభుత్వసంస్థల్లో బట్టలుతికే కాంట్రాక్టు పనులను రజక సొసైటీలకు అప్పగించాలని, రజక కులస్తులకు వ ృత్తి రక్షణ కల్పించాలని కులసంఘాల నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. ఇదే విషయమై పలుమార్లు నేరుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలను కలిసి వినతపత్రాలు అందజేశారు. సంఘాల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర?యం తీసుకున్నారు. ప్రభుత్వసంస్థల్లో బట్టలు ఉతికే పనులను ప్రైవేట్ వ్యక్తులకు, కార్పొరేట్ కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదనే నిర?యించడంతో ఫెడరేషన్ పరిధిలోని 4,417 రజక సొసైటీలు హర్షం వ్యక్తం చేశాయి.రజక సొసైటీల ద్వారా రజకులకు మాత్రమే ఆ పనులను అప్పగించాలని నిర?యించారు. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జూన్30వ తేదీన జీవో 102 ను జారీ చేసింది. ప్రభుత్వ హాస్టళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లోని స్పోర్ట్స్ అకాడమీల హాస్టళ్లు, దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలు, రోడ్లు భవనాలశాఖ పరిధిలోని గెస్ట్‌హౌస్‌లు, పోలీస్ డిపార్టమెంట్ హెడ్‌క్వార్టర్లు, బెటాలియన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డిస్ట్రిక్ట్ వైద్యశాలలు, తెలంగాణ వైద్యా విధాన పరిషత్‌లోని దవాఖానల్లో బట్టలు ఉతికే పనిని అప్పగించాలని నిర?యించింది. ఆ మేరకు 102 జీవోలో స్పష్టంగా పేర్కొంటూ వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ వాషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఎండీకి ఆదేశాలను సైతం జారీ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 102 జీవో అమలును అటకెక్కించింది. జీవో అమలుకు అనుమతి మంజూరు చేయాలని తెలంగాణ వాషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఫిబ్రవరిలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ప్రతిపాదనలు పంపి ఏడాది కావస్తున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి స్పందన లేదు. జీవో అమలు చేయాలని ఇప్పటికీ రజకసంఘాల నేతలు, రాష్ట్రంలోని 4,417 సొసైటీలు అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి, మంత్రులను కూడా కలిశాయి. అయినా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంపై రజకసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా 102 జీవోను వెంటనే అమలు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మధ్య తరగతి వారి కోసం గచ్చిబౌలిలో ఇళ్లు!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతిల్లు ఒక కల. అందులో హైదరాబాద్ వంటి నగరంలో సొంతిల్లు ఉంటే అది చాలు. అదీ గచ్చిబౌలిలో ఇల్లు తక్కువ ధరకు లభిస్తే అంతకంటే ఏంకావాలి? అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం సింగిల్ బెడ్ రూం ఇళ్లను అందుబాటులోకి తెచ్చింది. సింగిల్ బెండ్ రూం ఇళ్లను తెలంగాణలోని ముఖ్యమైన ప్రాంతాల్లో విక్రయించేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈవేలం ద్వారా ఈ గృహాలను సొంతం చేసుకునే వీలుంది.ప్రధానంగా హైదరాబాద్ వంటి నగరంలో అదీ గచ్చిబౌలి లో ఒక చిన్న ఇల్లు ఉన్నా చాలు. ఇక జీవితం స్థిరపడిపోయినట్లే. అందుకే లోయర్ ఇన్ కమ్ గ్రూపుల వారి కోసం తీపికబురు చెప్పింది. హైదరాబాద్ తో పాటు ఖమ్మం, వరంగల్ లోని 339 ప్లాట్లను అందుబాటులోకి తెచ్చింది. తక్కువ మొత్తంతో ఈ ప్లాట్లను కొనుగోలు చేసే వీలుంది. ఇరవై ఆరు లక్షల నుంచి ముప్పయి లక్షలోపు చెల్లించి ప్లాట్ ను సొంతం చేసుకునే వీలుంది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఈ మేరకు పత్రికల్లోనూ ప్రకటన జారీ చేసింది. అయితే నెలకు యాభై వేల రూపాయలు లోపు ఉన్నవారు మాత్రమే ఈ ఇంటిని సొంతం చేసుకోవడానికి అర్హులు.తెలంగాణ హౌసింగ్ బోర్డు వీటిని నిర్మించింది. ఇందులో ఖాళీగా ఉన్న 339 ప్లాట్లను విక్రయించేందుకు వేలం నిర్వహిస్తుంది. గచ్చిబౌలిలో 111 ప్లాట్లు ఉన్నాయి. వరంగల్ లో 102, ఖమ్మంలో 126 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, ఇవన్నీ ప్రైమ్ ఏరియాలోనే అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. అయితేవీటిని కొనుగోల చేయడానికి గడువును కూడా విధించింది. 540 - 620 చదరపు అడుగుల్లో వీటిని నిర్మించారు.ఒక చిన్న కుటుంబానికి ఈ ఇళ్లు సరిపోతాయని,భవిష్యత్ బాగుంటుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.గచ్చిబౌలిలో ప్లాట్ల ధర 26 లక్షల నుంచి 36.20 లక్షలవరకూ నిర్ణయించింది. వరంగల్ లో 19 నుంచి 21.50 లక్షలకు, ఖమ్మంలో 11.25 లక్షలకు మాత్రమే విక్రయించనున్నారు. ఈ ప్లాట్లను సొంతం చేసుకోవాలంటే లక్షరూపాయలు డిపాజిట్ ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లోనూ, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే వీలుంది. గచ్చిబౌలి ప్లాట్లను వచ్చే నెల 6వ తేదీ, వరంగల్ ప్లాట్లను జనవరి 8న, ఖమ్మంలోని ప్లాట్లను జనవరి 10న లాటరీ తీస్తారు. లాటరీ లో ఎంపికయిన వారికి మాత్రమే ప్లాట్లను కేటాయించను న్నారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ లో చూడవచ్చు.

# సింగపూర్‌లో చర్చిలో ఫేక్ బాంబు..

# భారత సంతతి యువకుడిపై కేసు నమోదు




సింగపూర్: సింగపూర్‌లోని ఓ చర్చిలో ఉగ్రవాద బెదిరింపులు కలకలం సృష్టించాయి. బాంబు పెట్టామని బెదిరింపు కాల్ చేయడంతో పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. చివరకు అది ఫేక్ బెదిరింపు అని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని భారత సంతతికి చెందిన కోకుల్‌నాథ్ మోహన్‌గా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేశారు. సింగపూర్‌లోని అపర్ బుకిట్ టిమా ప్రాంతంలో ఉన్న సెయింట్ జోసెఫ్ చర్చికి స్థానిక కాలమాన ప్రకారం ఉదయం 7.11 బాంబు బెదిరింపు వచ్చింది. అదే సమయంలో కార్డ్‌బోర్డ్ రోల్స్‌లో ఒక బాంబు కనిపించింది. రాళ్ల ముక్కలు నింపి, ఎరుపు వైర్లు బయటకు కనిపించేలా అమర్చి.. నలుపు, పసుపు రంగు టేప్‌తో చుట్టిన మూడు వస్తువులను ఉంచాడు. ఐఈడీ బాంబులా కనిపించడంతో చర్చిలోని వారంతా తీవ్ర భయాందోళనలకు గురై పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన చర్చికి చేరుకున్న పోలీసులు.. డిస్పోజ్ చేసేందుకు ప్రయత్నించగా అది ఫేక్ బాంబు అని తేలింది. కాగా, ఈ బాంబు బెదిరింపుతో జరగాల్సిన ప్రార్థనా కార్యక్రమాలు అన్నింటినీ రద్దు చేశారు. ఇక ఈ నకిలీ బాంబుతో బెదిరింపులకు పాల్పడింది భారత సంతతికి చెందిన సింగపూర్ పౌరుడు కోకుల్‌నాథ్ మోహన్‌గా పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో అతనికి ఎలాంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధం లేదని నిర్ధారించారు. కాగా, నిందితుడిని కోర్టులో హాజరుపరచగా.. మానసిక వైద్య పరీక్షల కోసం మూడు వారాల పాటు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో కోకుల్‌నాథ్ దోషిగా తేలితే గరిష్టంగా పదేళ్ల జైలు శిక్ష లేదా ఐదు లక్షల సింగపూర్ డాలర్ల జరిమానా విధించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మహిళలకు జీరో టికెట్ బదులు ఫ్రీ బస్ పాస్ కార్డు..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ బదులు ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని నిర్ణయించడం పట్ల ఆర్టీసీ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోజరిగిన ఆర్టీసీ సమీక్ష సమావేశం లో ఈ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరగడంతో మహిళలకు జీరో టికెట్ జారీ చేసే సమయంలో కండక్టర్లు కొంత గందరగోళానికి గురవుతున్నారని.. పురుషులకు కూడా పొరపాటున జీరో టికెట్లు ఇస్తుండటంతో వారిని ఉద్యోగంలో నుంచి తీసేస్తున్నారని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. ఈ క్రమంలోనే జీరో టికెట్ బదులు ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశామని గుర్తుచేసింది. దీనిపై ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యాల దృష్టికి జేఏసీ తీసుకెళ్లిందని తెలిపింది. మే 6న రవాణా శాఖ మంత్రితో జరిగిన సమావేశంలోనూ దీని గురించి ప్రస్తావిస్తే సానుకూలంగా స్పందించారని చెప్పింది. ఈ క్రమంలోనే భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగిన ఆర్టీసీ సమీక్షా సమావేశంలో ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

# రైల్వే బాదుడు



**- రూ.600 కోట్ల అదనపు భారం**
**- 26 నుంచి టికెట్ ఛార్జీల పెంపు**
**- ఎసితో సమానంగా స్లీపర్ క్లాస్‌పైనా వడ్డన**

న్యూఢిల్లీ : దేశ ప్రజలపై కేంద్రంలోని మోడీ సర్కారు మరో భారం మోపింది. ఈ ఏడాది జులైలో ఒకసారి ఛార్జీలు పెంచిన భారతీయ రైల్వే మరోసారి ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. సాధారణంగా సామాన్యులు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే తొలుత రైల్వేనే ఎంపిక చేసుకుంటారు. వారినే లక్ష్యంగా చేసుకుని ఛార్జీలను పెంచడం గమనార్హం. జనరల్ క్లాస్‌లో 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు కిలోమీటరుకు ఒక పైసా చొప్పున పెంచాలని నిర?యించింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎయిర్ కండిషన్డ్ లేని (నాన్ ఎసి) కోచ్‌ల్లో ప్రయాణాలకు కిలోమీటరుకు 2 పైసలు పెంచింది. ఎయిర్ కండిషన్డ్ (ఎసి) కోచ్‌లలో ప్రయాణ ఖర్చు కూడా కిలోమీటరుకు 2 పైసలు పెరిగింది. ఫస్ట్ క్లాస్ ఎసిలో ప్రయాణించే ధనవంతులతో సమానంగా స్లీపర్ బోగీలో ప్రయాణించే సాధారణ ప్రయాణికుడిపై భారం మోపడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. నాన్ ఎసి, ఎసి కోచ్‌ల్లో ప్రయాణాలకు ప్రతి 500 కిలోమీటర్ల దూరానికి ఇప్పుడున్న టికెట్ రేటుపై రూ.10 అదనంగా చెల్లించాల్సి ఉంది. పెరిగిన కొత్త ఛార్జీలు ఈ నెల 26 నుంచి అమలులోకి వస్తాయని రైల్వే తెలిపింది. సబర్బన్ రైలు ప్రయాణ ఛార్జీలను రైల్వే పెంచలేదు. 215 కిలోమీటర్ల దూరం వరకు జనరల్ క్లాస్ రైలు టికెట్ల రేట్లలో ఎలాంటి మార్పూ లేదు. ఛార్జీల పెంపు వల్ల రైల్వే ఆదాయం ఏటా రూ.600 కోట్లు పెరుగుతుందని రైల్వే బోర్డు పేర్కొన్నా వాస్తవంలో అధి ఇంకా ఎక్కువగానే వుంటుందని పరిశీలకుల భావన. ఈ ఏడాది జులైలో చార్జీలను పెంచిన రైల్వే.. ఆరు నెలలు కూడా పూర్తి కాకుండానే రెండోసారి పెంచడం గమనార్హం.ఇప్పటికే ద్రవ్యోల్బణం ప్రభావంతో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రమవుతున్నాయి. దీంతో సామాన్యుడి ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పుడు రైల్వే ఛార్జీల బాదుడుతో జనం జేబులకు చిల్లులు పడనున్నాయి. నిరుద్యోగం, అమలులో లేని కనీస వేతనాలు, వేతనాలు పెరగకపోవడం వంటి పరిస్థితులతో కష్టాలను ఎదుర్కొంటున్న ప్రజలు.. తాజాగా మోడీ సర్కారు తీసుకున్న నిర?యంపై తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. జనరల్ బోగీల సంఖ్య పెంచకపోగా, స్లీపర్ బోగీలను తగ్గించి, ఎసి బోగీలను పెంచడంతో బెర్తులు దొరక్క సామాన్యుడు నానా అవస్థలు పడుతున్నాడు. ఇప్పుడు ఫస్ట్ క్లాస్ ఎసి సహా అన్ని తరగతులతో సమానంగా స్లీపర్ క్లాస్‌కు పెంచేయడం దారుణమని జనం ఆగ్రహంగా వున్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

చాగలమర్రి : చాగలమర్రి మండలం లోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. 1827 వ సంవత్సరంలో రామానుజన్ గారు జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి సంబంధించిన సమస్యలను సాధించారు. గణిత ఉపాధ్యాయులు ఫారుక్ గారు మాట్లాడుతూ, 20 వ శతాబ్దపు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో ఒక్కరిగా పేరు సంపాదించిన భారతీయుడు మన శ్రీనివాస రామానుజన్. ఈయన "సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మాథమాటిక్స్" అనే పుస్తకం రామానుజన్ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసింది. మన దేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన రామానుజన్ అనారోగ్య కారణాలతో తన 33 వ యేట మరణించాడు.

గణిత శాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది అని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గణిత శాస్త్రవేత్తల చిత్ర పటాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ గొప్పదనం గురించి వివరించారు.

# ఇచ్చాపురంలో కొత్త నేత కావలెను..

శ్రీకాకుళం, : ఏపీ రాజకీయాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. గేట్ వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే కాదు.. ఇది పాదయాత్రలకు పెట్టింది పేరు. ఏ నేత పాదయాత్రలు స్టార్ట్ చేసినా.. ఇక్కడి నుంచే.. ఇక్కడితో షెడ్యూల్ చేసుకుంటారు. దీంతో పొలిటికల్ సర్కిల్స్‌లో ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్‌టాపిక్‌గానే ఉంటుంది. నిజానికి ఇచ్ఛాపురంలో వైసీపీకి ఎప్పుడూ ఎదురుదెబ్బలే తగులుతున్నాయ్. గత మూడు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇక్కడ విజయం సాధించలేకపోయింది. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా.. అక్కడ ఫ్యాన్ పార్టీ జెండా ఎగరడం లేదు. ఐతే వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రికార్డును బ్రేక్ చేయాలని.. ఇచ్ఛాపురం అడ్డాలో పార్టీ జెండా ఎగురవేయాలని వైసీపీ ఫిక్స్ అయింది. దీనికోసం ఎలాంటి మార్పులకైనా, రిపేర్లకైనా సిద్ధంగా కనిపిస్తోంది.ఇచ్ఛాపురం నుంచి టీడీపీ నుంచి బెందాళం అశోక్ కుమార్.. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి.. ఇచ్ఛాపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోటలా ఉంది. అంతకుముందు.. కాంగ్రెస్సేతర అభ్యర్థులే అక్కడ విజయం సాధించారు. ఐతే వైసీపీ ఆవిర్భావం తర్వాత.. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఆ పార్టీకి మారింది. టీడీపీ ఓటు బ్యాంక్ మాత్రం చెక్కు చెదరలేదు. 2014 ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో వైసీపీ తరపున నర్తు రామారావు బరిలో దిగి ఓడిపోయారు. దీంతో 2019 ఎన్నికల్లో పిరియా సాయిరాజ్‌ను పోటీకి దింపింది వైసీపీ. ఆయన కూడా 7వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో 2024 ఎన్నికల ముందు.. సాయిరాజ్‌ను సమన్వయకర్తగా తప్పించిన వైసీపీ.. ఆ బాధ్యతలను ఆయన సతీమణి పిరియా విజయకు అప్పజెప్పింది. అయినా వైసీపీకి నిరాశే మిగిలింది. 2024 ఎన్నికల్లో 39వేలకు పైగా ఓట్ల తేడాతో పిరియ విజయ ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించాలని పట్టుదలతో కనిపిస్తున్న వైసీపీ.. కొత్త అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. దీనికోసం క్షేత్రస్థాయిలో కసరత్తులు కూడా మొదలుపెట్టిందని టాక్.సామాజికవర్గాల వారీగా అన్ని రకాల లెక్కలు పక్కాగా అమలు చేసినా.. వైసీపీకి గత ఎన్నికల్లో కలిసి రాలేదు. జనాభాపరంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రెడ్డిక సామాజికవర్గంతో పాటు.. యాదవ, కాళింగ, అగ్ని కుల క్షత్రియ వర్గాల ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వైసీపీ హయాంలో యాదవ సామాజికవర్గానికి చెందిన నర్తు రామారావుకి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టిన జగన్.. ఆ వర్గానికి అండగా నిలిచారు. ఇక కాళింగ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సతీమణి విజయమ్మకి.. బీసీ కోటా జడ్పీ చైర్‌పర్సన్‌గా చాన్స్ అచ్చారు. పైగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇక రెడ్డి సామాజికవర్గానికి చెందిన శ్యామ్ ప్రసాద్ రెడ్డిని.. సిడాప్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఇలా అన్ని సామాజికవర్గాలకు జగన్ అవకాశం ఇచ్చినా.. నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో.. ఇచ్ఛాపురంలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది.వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో విజయం కోసం వైసీపీ పక్కాగా వ్యూహాలు అమలు చేస్తోంది. నేతల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడమే.. ఓటమికి కారణంగా వైసీపీ అధిష్టానం గుర్తించిందని తెలుస్తోంది. దీంతో ఇంచార్జిని మార్చే ఆలోచనలో ఉందట. పార్టీ వర్గాలు సహకరించడం లేదని పిరియా సాయిరాజు దంపతులు.. వైసీపీ బాస్ దగ్గర మొర పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఇచ్ఛాపురం పార్టీకి ట్రీట్‌మెంట్ మొదలుపెట్టిన జగన్.. నియోజకవర్గ నేతలతో సంప్రదింపులు మొదలుపెట్టారని తెలుస్తోంది. కొత్త నేత కోసం వేట మొదలుపెట్టారని టాక్. సామాజిక సమీకరణాలుతో పాటు అంగబలం,అధిష్టానం ముందు తమకి నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. మరి అధినేత ఎవరి వైపు మొగ్గు చూపుతారో చూడాలి.

# కియారా అద్వానీకి ఎదురుదెబ్బలు



బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు. భారీ అంచనాలతో విడుదలైన వార్ 2 సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమవడంతో, కియారాకు భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో అనేక అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. హృతిక్ రోషన్ - ఎన్టీఆర్ మల్టీస్టారర్ గా తెరకెక్కిన వార్ 2 చిత్రం ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదలై మొదటి వీకెండ్ వరకూ చక్కటి కలెక్షన్లను రాబట్టింది. అయితే ఆ తర్వాత కలెక్షన్స్ డ్రాప్ కావడంతో భారీ నష్టాలు మిగిలాయి. ఇదే సమయంలో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ చిత్రం డిజాస్టర్ కావడంతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. వార్ 2 విఫలమైన తర్వాత YRF స్పై యూనివర్స్ ప్రాజెక్టులపై మళ్లీ వ్యూహాలు పునః సమీక్షించబడుతున్నాయని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. కియారా అద్వానీతో వైఆర్ఎఫ్ మూడు సినిమాల డీల్ చేసినట్లు సమాచారం. స్పై యూనివర్స్ లో ప్రధాన మహిళా పాత్రల కోసం ఆమెను ఎంపిక చేసినప్పటికీ, తాజా ఫలితంతో ఆ కాంట్రాక్ట్ రద్దు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వార్ 2 చిత్రంలో కియారా తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కెరీర్‌లో తొలిసారి బికినీ లుక్ లో కనిపించారు. కానీ కథా బలం లేకపోవడంతో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడంలో సినిమా విఫలమైంది. ఫలితంగా కియారాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల తల్లి అయిన కియారా, ప్రస్తుతం మేటర్నిటీ బ్రేక్ తీసుకున్నారు. ఈ కారణంగా కూడా ఆమె కొత్త సినిమాలకు కొంత విరామం ఇచ్చారు. ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, వైఆర్ఎఫ్ సంస్థ స్పై యూనివర్స్‌లో తదుపరి ప్రాజెక్టులకు కొత్త భామలని ఎంపిక చేయాలని చూస్తుందనే టాక్ వినిపిస్తుంది. వార్ 2 పరాజయం తర్వాత బాలీవుడ్ లో హై బడ్జెట్ యాక్షన్ సినిమాలపై మరోసారి సమీక్ష ప్రారంభమైందని తెలుస్తోంది. ప్రేక్షకులు కొత్త కథలు, లోతైన భావోద్వేగాలు కోరుకుంటున్నారు అని నిర్మాతలు విశ్లేషిస్తున్నారు. తారల గ్లామర్ మాత్రమే కాదు, కథకు బలం అవసరం అనే విషయాన్ని ఈ ఫలితం మళ్లీ రుజువు చేసింది. మరి వార్ 2 ఫెయిల్యూర్ కియారాకు ఎంత వరకూ ఇబ్బంది కలిగిస్తుందో వేచి చూడాల్సిందే. YRF అధికారికంగా కాంట్రాక్ట్ గురించి ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, బాలీవుడ్ బిజినెస్ వర్గాల్లో గుసగుసలు

# సినిమా..

## విశ్వక్ సేన్‌తో నిహారిక రొమాంటిక్ మూమెంట్..





టాలీవుడ్‌లో మెగా కుటుంబం గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. చిరంజీవి మెగాస్టార్‌గా ఓ వెలుగు వెలుగుతుండగా, ఆయన బాటలో ఇండస్ట్రీకి వచ్చిన చాలా మంది హీరోలు అశేష ప్రేక్షకాదరణ సంపాదించారు. ఈ ఫ్యామిలీ నుండి హీరోలు చాలా మంది ఇండస్ట్రీకి వచ్చిన హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది మాత్రం మెగా డాటర్ నిహారిక కొణిదెల మాత్రమే. తొలుత యాంకర్‌గా రాణించిన ఈ భామ హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించినా పెద్దగా విజయాలను అందుకోలే కపోయింది. అయితే ఇటీవల నిర్మాతగా మారిన ఆమెకు ఆ రంగంలో మంచి విజయం దక్కింది. ప్రస్తుతం సినిమాలతో పాటు నిర్మాతగాకూడా బిజీగా గడుపుతోంది. ఇలాంటి సమయంలో నిహారిక, టాలీవు డ్ యంగ్ హీరో విశ్వక్ సేన్‌తో కలిసి ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఇద్దరూ రొమాంటి క్‌గా కనిపించడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. "ఇది ఎప్పుడు షూట్ చేశారు?", "ఇద్దరికీ ముందే పరిచయం ఉందా?" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆ వీడియో చూస్తే ఇద్దరూ సినీ ఇండస్ట్రీలోకి రాకముందు చేసిన వీడియో అని అర్థమవుతోంది. అయినప్పటికీ ఈ పాతవీడియో మళ్లీబయటకురావడంతో అభిమాను ల్లో పెద్ద చర్చకు దారితీసింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే, నిహారిక కాలేజీ రోజుల్లో విశ్వక్ సేన్‌కు సీనియర్‌గా ఉన్నట్టు ఒక సినిమా ఈవెంట్‌లో చెప్పింది. ఇప్పుడు ఆ సీనియర్-జూనియర్ జంట వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతూ హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం విశ్వక్ సేన్ టాలీవుడ్ యువ హీరోలలో వన్ ఆఫ్ ది బెస్ట్‌గా హీరోగా ఉన్నాడు. మనోడు ఎంతో డెడికేషన్‌తో సినిమాలు చేస్తున్నా కూడా సరైన సక్సెస్‌లు రావడం లేదు. దీంతో ఆయన ఫ్యాన్స్ కూడా నిరాశలో ఉన్నారు. తదుపరి చిత్రంతో అయిన విశ్వక్ సేన్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!



షరతులచిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకా శాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు. 'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్.. అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కిచెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ. రీసెంట్‌గా ఓఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.' అంటూ పేర్కొన్నది. దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావనరావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైం ది. గతంలోటాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

# అతను అమ్మాయిల పిచ్చోడు..





వైల్డ్ కార్డ్ ఎంట్రీతో కలకలలాడుతోంది. మొత్తం ఇంట్లో 16 మంది కంటెస్టెంట్స్ ఉండగా.. వైల్డ్ కార్డ్ ద్వారా వచ్చిన వారు మొదటి రోజే ఆట మొదలెట్టారు. పాత కంటెస్టెంట్స్ కంటే ఎక్కువ పాపులారిటీ, ప్రేక్షకుల దృష్టిలో పడేందుకు తెగ ట్రై చేస్తున్నారు. ఇక వచ్చిరాగానే దివ్వెల మాధురి కళ్యాణ్‌తో గొడవ పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆమె కన్నీరు పెట్టుకుని అందరికీ ట్విస్ట్ ఇచ్చింది. ఇక ఈ విషయంపై పికిల్స్ పాప , దివ్వెల మాధురి చర్చించుకున్నారు. ఈక్రమంలోనే రమ్య మోక్ష సంచలన వ్యాఖ్యలు చేసింది. సోమవారం జరిగిన ఎపిసోడ్‌లో భాగంగా.. రమ్య మాట్లాడుతూ.. కళ్యాణ్ అమ్మాయిల పిచ్చోడు.. అతని ప్రవర్తన వేరేలా ఉంటుంది. తనూజ పై చేతులు వేసి తడుమతుంటే నాకే ఏదోలా ఉంది. అదే విధంగా నాతో ప్రవర్తిస్తే లాగిపెట్టి ఒక్కటి ఇచ్చేస్తా.. కిందేసి తొక్కేస్తా. ఈ విషయంలో తనూజ ఎందుకు ఊరుకుంటుందో తెలియడం లేదు. కళ్యాణ్‌ను కూడా ఆమె ఆపడం లేదు. రెండు చేతులూ కలిస్తేనే కదా చప్పట్లు.. వారిద్దరు కాంబినేషన్ ఏంటో అర్థం కాదు అనగా.. దానికి దివ్వెల మాధురి అవును కళ్యాణ్ తన ప్రొఫెషన్ ఏంటో కూడా మర్చిపోయి ఇలా అమ్మాయిలతో చేస్తున్న బిహేవియర్ బాగాలేదు అని అంటుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఇది తెలిసి రమ్యపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విడాకుల రూమర్స్.. జీవితం ఎన్నో పాఠాలు నేర్పింది: హన్సిక

హన్సిక మోత్వాని.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న పేరు.. ఈ హీరోయిన్ భర్తతో విడాకులు తీసుకోబోతుంది అనే రూమర్స్ తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. అయితే అలాంటి హన్సిక తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సంచలన పోస్ట్ పెట్టింది. అయితే విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ హన్సిక ఇలాంటి ఒక పోస్ట్ పెట్టడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మరి ఇంతకీ హన్సిక పెట్టిన ఆ పోస్ట్ లో ఏముంది అనేది ఇప్పుడు తెలుసుకుందాం. తాజాగా హన్సిక మోత్వాని బర్త్డే కావడంతో ఆమె తన అభిమానులు, సెలబ్రిటీలు, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ వీళ్ళందరి నుండి వచ్చిన విషెష్ కి రిప్లై ఇస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఇక ఆ పోస్టులో ఏముందంటే.. "ఈ సంవత్సరం నా జీవితం నేను అడగకుండానే నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నాలో ఏదో తెలియని బలం ఉంది అనే విషయాన్ని కూడా బయట పెట్టింది. నా బర్త్ డే రోజున మీ అందరి శుభాకాంక్షలుతో నా హృదయం ఉప్పొంగిపోతోంది.. నా మనసు చాలా ప్రశాంతంగా ఉంది.

## రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను.. డ్యూడ్ సినిమాపై మమితా బైజు

కోలీవుడ్ యంగ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి డ్యూడ్. ఈ మూవీలో మమితాబైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అక్టోబర్ 17న విడుదల చేయనున్నారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఈ సందర్భంగా మమితాబైజు ఆసక్తికర కామెంట్స్ చేసింది. కథలో ఉన్న కొత్తదనం వల్ల ఈ సినిమాకు ఒకే చెప్పానంది మమితా బైజు. కీర్తిశ్వరన్ చెప్పిన కాన్సెప్ట్ చాలా ఎక్జయిటింగ్‌గా, కొత్తగా అనిపించింది. నా పాత్ర కునాల్ కథలో చాలా కీలకంగా ఉంటుంది. నేను ఇదివరకెన్నడూ చేయని విధంగా ఉంటుంది. నా పాత్ర చాలా చాలెంజింగ్‌గా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు భావోద్వేగపూరితంగా ఉంటాయి. ఆ సన్నివేశాల కోసం నేను రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. కానీ సెట్‌లో మాత్రం పూర్తిగా పర్‌ఫార్మెన్స్ పైనే ఫోకస్ పెట్టా. నా మీద ఎలాంటి ఒత్తిడి పడలేదు. నేను ప్రతీ సారి పూర్తిగా ప్రిపేరై వెళ్లేది. ఇది నాకు చాలెంజింగ్‌గా, రివార్డులా అనిపించిందని చెప్పుకొచ్చింది. ఇక కోస్టార్ ప్రదీప్ రంగనాథన్ గురించి మాట్లాడుతూ.. సెట్‌లో ప్రదీప్‌తో ఉన్నపుడు ఫన్‌గా ఉండేది.. తేలికగా అనిపించేది.. చాలా సహజసిద్ధమైన ఎనర్జీతో ప్రతీ సీన్‌ను పండించేలా చేసేవాడు. ఒక అర్థవంతమైన కోర్ పాయింట్‌తోపాటు ఫన్‌గా సాగుతుంది. డ్యూడ్ సినిమా కథ అన్ని రకాల వయస్సుల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఉంటుందని చెప్పుకొచ్చింది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215